APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | మంగళవారం | 18 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 77 | పేజీలు : 12 | వెల : 5/-



ల్యాబ్ టెక్నిషియన్ పోస్ట్ ఫలితాలు విడుదల

2 లో..



## సౌదీ అరేబియాలో ఘోర ప్రమాదం

- డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొన్న టూరిస్ట్ బస్సు
- మంటలు చెలరేగడంతో 46 మంది మృత్యువాత
- బతికి బయటపడ్డ ఒకే ఒక్కడు
- మృతులంతా హైదరాబాద్ పాతబస్తీ వాసులు
- మక్కాకు వెళుతుండగా ప్రమాదం

**హైదరాబాద్- నీలగిరివార్త :** సౌదీ అరేబియాలో ఘోర విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంగా భారీ రోడ్డు ప్రమాదం సంభవించింది. మక్కా నుంచి మదీనా వెళుతున్న యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంక ర్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పెద్ద దుర్ఘటన చోటు చేసుకుంది. ఈమంటల్లో హైదరాబాద్‌కు చెందిన 45 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ తెలిపిన వివరాల ప్రకారం 54 మంది

మిగతా 2వ పేజీలో..

### మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

- అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం
- అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం
- హైదరాబాద్‌లో మృతుల కుటుంబాలకు పీసీసీ చీఫ్ పరామర్శ



2 లో..



## డిసెంబర్ 31 డెడ్‌లైన్

- తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు అల్టిమేటం
- ఎక్కడుంటారో తేల్చుకోవాలని సలహా
- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ
- స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై సీరియస్
- నాలుగు వారాల గడువు విధించిన సుప్రీంకోర్టు

2 లో..



## విశాఖ ఉక్కుపై విశాల హృదయం

- ప్రైవేటీకరించడం లేదన్న ఏపీ సర్కారు
- ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల

2 లో..

## ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక పరిణామం

- ఉమర్‌కు సహకరించిన అమీర్ రషీద్
- ఎన్ఐఎ కస్టడీకి అప్పగించిన పాటియాల కోర్టు

2 లో..



# డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు

- ప్రజాపాలన వారోత్సవాల అనంతరం నోటిఫికేషన్
- కేబినేట్‌లో మంత్రులతో చర్చించిన సిఎం రేవంత్
- ప్రజాపాలన వారోత్సవాల్లో గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం

**హైదరాబాద్- నీలగిరివార్త :** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాత ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. డిసెంబర్ రెండో వారంలో



స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఉంటుందని పేర్కొంది. ప్రజాపాలన వారోత్సవాల తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్ ఉంటాయని మంత్రివర్గ భేటీ స్పష్టం చేసింది. డిసెంబర్ 1 నుంచి 9 వరకు తెలంగాణ ప్రజాపాలన వారోత్సవాలు

మిగతా 2వ పేజీలో..

### రైతు పథకాలు ఇస్తారా?

- బీహార్ ఎన్నికల్లో గేమ్ చేంజర్‌గా మహిళారోజ్ గార్ యోజన పథకం
- ఎన్నికలకు ముందు మహిళలకు రూ.2500పథకం అమలు చేస్తారా?
- లోకల్ ఎలక్షన్స్ ముందే రైతుబంధు రైతుభరోసా పథకాలు వస్తాయా!
- తెలంగాణలోనే మార్గదర్శిగా కేసీఆర్ రైతు బంధు పథకం
- నగదు బదిలీ పథకాల గురించి రాజకీయవర్గాల్లో చర్చనీయాంశం

2 లో..





## గిగ్ వర్కర్లకు ఇక రక్షణ

- వెట్టినుంచి విముక్తితో పాటు ఉద్యోగ భద్రత
- సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా బిల్లు
- చర్చించి ఆమోదించిన తెలంగాణ కేబినేట్
- గిగ్ వర్కర్లకు చట్టం చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణ

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ గిగ్ వర్కర్స్ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ భేటీలో 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సామాజిక భద్రత, సంక్షేమం బిల్లు-2025'పై చర్చించిన అనంతరం బిల్లుకు

మిగతా 2వ పేజీలో..



## హసీనాకు ఉరిశిక్ష

- అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్న అభియోగం
- ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు

ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది.

2 లో..



ఉగ్రమూకలను

## వదలం

- పాతాళంలో దాక్కున్నా పట్టుకుని శిక్షిస్తాం
- హోంమంత్రి అమిత్ షా హెచ్చరిక

ఢిల్లీ కారు పేలుడు నిందితులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పేలుళ్ల నిందితులను ఎక్కడున్నా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

2 లో..

## బీహార్‌లో బిజెపి ఓట్ చోరీ సుస్పష్టం

- ఓట్లు వచ్చినా సీట్లు తగ్గిన మహాకూటమి
- ఓట్లు తగ్గినా సీట్లు బిజెపికి పెరిగాయి
- గాంధీభవన్ ముందు యూత్ కాంగ్రెస్ నిరసన
- పిసిపి చీఫ్ మహేశ్, మంత్రి పొన్నం విమర్శలు




**హైదరాబాద్- నీలగిరివార్త :** బీహార్‌లో దొడ్డి దారిన ఎన్డీయే కూటమి విజయం సాధించిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.. ఓట్ చోరీ నీ నిరసిస్తూ గాంధీ భవన్ ముందు యూత్ కాంగ్రెస్ నేతల ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎన్నికలు జరగాలన్నారు. యువజన కాంగ్రెస్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్ని చైతన్య వంతం చేసే విధముగా ఉందని కొనియాడారు. ఓట్ చోరీపై ప్రజలను చైతన్యవంతం చేస్తూ రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారన్నారు. ఓటు విలువ తెలియక ఉండటం శోచనీయమన్నారు. బీహార్ ఎన్నికల్లో సామాన్యులకు తెలియని

మిగతా 2వ పేజీలో..



## చీఫ్ జస్టిస్‌పై దాడి ఘటన

- జంతర్‌మంతర్ వద్ద దళిత సంఘాల ధర్నా

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ ఢిల్లీ జంతర్ మంతర్‌లో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. సీజేఐ గవాయ్‌పై

మిగతా 2వ పేజీలో..

## బిజెపి గెలిస్తే ఇవిఎంల ట్యాంపర్

- మీరు గెలిస్తే ప్రజాస్వామ్యబద్ధమా
- జూబ్లీహిల్స్ ఓటమితో కుంగిపోం
- కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ ఈటెల



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఉప ఎన్నికల్లో అధికార పార్టీ గెలవడం సహజమే అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. గెలిచినా, ఓడినా అధికారం ఉన్నా, లేకపోయినా దశాబ్దాలుగా కాషాయ జండా పట్టుకుని ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. గెలిస్తే బీజేపీ వాళ్ళు ఈవీఎంలను ఏదో చేశారని అంటున్నారు. మరి జూబ్లీహిల్స్ ఎన్నికలో ఈవీఎం మేనేజ్ చేశారా?, దొంగ ఓట్లు నమోదు చేయించారా?. తెలంగాణలో, కర్ణాటకలో కూడా మీరే గెలిచారు, మరి అక్కడ కూడా అలానే చేశారా?. మీరు గెలిస్తే ఒక న్యాయం.. మేము గెలిస్తే ఓట్ చోరీ అని అంటారా?. ఏం చేస్తావో ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి, ఇలాంటి ఆరోపణలు కాదు. బరిగీసి కొట్లాడే తత్వం లేనప్పుడు పార్టీ ముందుకు పోయే అవకాశం లేదు. అధికార పార్టీ హంగుల వల్ల ఉపఎన్నికల్లో గెలుస్తుంది. పార్టీ అంటే నాయకులు అందరూ బాధ్యత తీసుకుంటారు. కిషన్ రెడ్డి గారినో, ఇంకొకరినో బాధ్యులు చెయ్యలేం. జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే చనిపోయిన వెంటనే బీజేపీ తిరిగి ఉంటే ఫలితం వేరుగా ఉండేదన్నారు. వేలాది మంది బీజేపీ కారకర్తలు, వందల మంది నాయకుల భవిష్యత్తు

మిగతా 2వ పేజీలో..

## సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

- డిపెండెంట్ ఉద్యోగాలను కాపాడుకోవాలి
- డిసెంబర్ 13న సింఎండి కార్యాలయ ముట్టడి
- ఖమ్మం జాగృతి బాటలో కల్వకుంట్ల కవిత వెల్లడి



**ఖమ్మం- నీలగిరివార్త :** డిపెండెంట్ ఉద్యోగాలు కాపాడుకోలేని స్థితిలో ఇప్పుడు ఉన్నామని జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్ 13న సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడి చేయబోతున్నామని ఖమ్మం జిల్లాలో జాగృతి బాటలో కవిత ప్రకటించారు. సింగరేణి ఉద్యోగం ఒక కుటుంబానికి ఇన్సూరెన్స్ లాంటిదని... డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేస్తామన్నారు. సోమవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సింగరేణిలో కార్మికులతో కవిత మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా

మిగతా 2వ పేజీలో..

# పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

- ఏనుమాముల మార్కెట్‌లో నిలిచిన కొనుగోళ్లు
- సిసిఐ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు
- కేంద్ర, రాష్ట్రాలది మొద్దు నిద్ర అంటూ కెటిఆర్ విమర్శలు





**వరంగల్- నీలగిరివార్త :** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లపై తీవ్ర గందరగోళం నెలకొంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ తీరుపై రైతులు, జిన్నింగ్ మిల్లర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీసీఐ కొత్త కొర్రీలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు, వ్యాపారులు తెలిపారు. ఈ క్రమంలో నేటి నుంచి జిన్నింగ్ మిల్లుల బంద్‌కు వ్యాపారులు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు నేపథ్యంలో రైతులు పత్తిని మార్కెట్‌కు తీసుకురాని పరిస్థితి. దీంతో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ బోసిపోయింది. పత్తి కొనుగోళ్లపై ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల్లో ఆందోళన నెల కొంది. తీసిన పత్తిని అమ్ముకో లేక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. పత్తి రైతుల బాధలపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు స్పందిస్తూ ప్రభు త్వంపై తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. పత్తి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు

మిగతా 2వ పేజీలో..

IBOMMA APK

## ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు నష్టం

- రవి హార్డ్ డిస్క్‌లో 21వేలకు పైగా సినిమాలు
- బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసేలా పైరసీ
- పైరసీ ద్వారా 20కోట్లు సంపాదించిన రవి
- 3 కోట్లు అకౌంట్‌లో ఫ్రీజ్ చేశామన్న సిపి సజ్జనార్
- కమిషనర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సినీపెద్దలు

**హైదరాబాద్- నీలగిరివార్త :** పైరసీతో సినీ పరిశ్రమకు భారీ నష్టం కలిగిందని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. పైరసీని అరికట్టే క్రమంలో ఐ బొమ్మ రవిని అరెస్ట్ చేశామన్నారు. ఐ బొమ్మ రవిపై మూడు

మిగతా 2వ పేజీలో..

## హసీనాకు ఉరిశిక్ష

- అల్లర్లలో కాల్పులకు ఆదేశించారన్నఅభియోగం
- ఢాకా ట్రైబ్యునల్ కోర్టు సంచలన తీర్పు



**ఢాకా - నీలగిరివార్త డెస్క్:** ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోర్టు ఉరిశిక్ష విధించింది. దశాబ్దాల పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ ట్రైబ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర్ల తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదించింది. ఆందోళనల కారణంగా హసీనా అధికారం నుంచి వైదొలగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ 'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాలకు పాల్పడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే ట్రైబ్యునల్ 2024 నాటి అల్లర్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాల ఆరోపణలు మోపింది. నెలల తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది.

## విశాఖ ఉక్కుపై విశాల హృదయం

- ప్రైవేటీకరించడం లేదన్న ఏపీ సర్కారు
- ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల

**అమరావతి- నీలగిరివార్త:** విశాఖ ఉక్కు పరిశ్రమపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ సంస్థను ప్రైవేటైజేషన్ చేయడం లేదని.. ప్రగతి వైపు ప్రస్థానం సాగిస్తుందని స్పష్టం చేసింది. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 17 నెలల్లో ఉక్కు పరిశ్రమకు రూ.15 వేల కోట్ల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించి నట్లు తెలిపింది. ఇక ఓవరాల్ కెపాసిటీ యుటిలైజేషన్‌ను 17 నెలల్లో 48 నుంచి 79 శాతానికి పెంచినట్లు సోదాహరణగా వివరించింది. దేశంలో మరే పబ్లిక్ సెక్టార్ కంపెనీకీ ఇవ్వని స్థాయిలో ప్రభుత్వాలు ఈ ఆర్థిక సాయం అందించినట్లు ప్రకటించింది.

## ఉగ్రచర్యలకు పాల్పడే వారిని వదలం

**హోంమంత్రి అమిత్ షా హెచ్చరిక**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** ఢిల్లీ కారు పేలుడు నిందితులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఢిల్లీ పేలుళ్ల నిందితులను ఎక్కడున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని.. పాతాళంలో ఉన్నా వేటాడి పట్టుకొచ్చి మరీ కఠిన శిక్షలు పడేలా చేస్తామని హెచ్చరించారు. సోమవారం హరియాణా లోని ఫరిదాబాద్‌లో జరిగిన నార్తరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో అమిత్ షా పాల్గొన్నారు. ఢిల్లీ పేలుళ్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రచర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టమని వార్నింగ్ ఇచ్చారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని మూలాల నుంచి నిర్మూలిస్తామని పునరుద్ఘాటించారు.

## ల్యాబ్ టెక్నిషియన్ పోస్ట్ ఫలితాలు విడుదల

**విడుదల చేసిన మంత్రి దామోదర రాజనర్సింహా**

**హైదరాబాద్- నీలగిరివార్త:** వివిధ విభాగాల్లో 1,284 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ – ఎఎ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షా ఫలితాలను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. ఎంపికైన వారి జాబితాను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా విడుదల చేశారు. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ జాబితాను అందుబాటులో ఉంచింది. 1,284 పోస్టులు భర్తీకి నోటిఫికే షన్ జారీ కాగా.. 24,045 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పోస్టులకు సంబంధించి పరీక్షను 2024, నవంబర్ 10వ తేదీన నిర్వహించారు. మొత్తం 23,323 మంది ఈ పరీక్షకు హాజరయ్యారు. మెరిట్ లిస్ట్ సిద్ధం చేసి.. సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసిన ప్రభుత్వం.. తాజాగా ఫైనల్ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసింది. ఎంపికైన అభ్యర్థులను రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బోధనాస్పత్రులు, జిల్లా, ఏరియా ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నియమించనున్నారు.

## ఢిల్లీ పేలుడు ఘటనలో కీలక పరిణామం

- ఉమర్‌కు సహకరించిన అమీర్ రషీద్
- ఎన్ఐఎ కస్టడీకి అప్పగించిన పాటియాల కోర్టు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో ఇటీవల జరిగిన భారీ పేలుడు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పేలుడుకు పాల్పడిన ఉమర్‌కు సహకరించిన నిందితుడు అమీర్ రషీద్ అలీని కట్టుదిట్టమైన భద్రత మధ్య పాటియాలా హౌస్ కోర్టు కాంప్లెక్స్‌లోని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ముందు సోమవారం నాడు హాజరుపరిచారు. ఈ మేరకు 10 రోజుల ఎన్ఐఏ కస్టడీకి కోర్టు ఆదేశించింది. ఆ వెంటనే రషీద్‌ను ఎన్ఐఏ కార్యాలయానికి అధికారులు తరలించారు. అమీర్ రషీద్ అలీని కోర్టుకు హాజరుపరిచే సమయంలో మీడియాను అనుమతించలేదు. కోర్టు కాంప్లెక్స్ చుట్టూ ఢిల్లీ పోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది మోహరించారు.

## ఐ బొమ్మ రవితో సినీ పరిశ్రమకు నష్టం

మొదటిపేజీ తరువాయి..

పైరసీ కేసులున్నాయని తెలిపారు. రవి.. వెబ్ సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఆరితేరాడని, సీక్రెట్ కెమెరాలతో కొత్త సినిమాలను పైరసీ చేస్తాడని తెలిపారు. దమ్ముంటే పట్టుకోండి అంటూ పోలీసులకు ఛాలెంజ్ చేసిన ఐ బొమ్మ రవి ప్రస్తుతం జైల్లో ఊచలు లెక్కపెడుతున్నాడు. రవి అరెస్ట్‌పై సీపీ సజ్జనార్ సినీ ప్రముఖులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పైరసీపై సంచలన విషయాలు బయటపెట్టారు. ఐ బొమ్మ రవి హార్డ్ డిస్క్ లలో దాదాపు 21 వేలకు పైగా సినిమాలు ఉన్నాయని తెలిపారు. పైరసీ ద్వారా రవి రూ. 20 కోట్లు సంపాదించాడని, అందులో రూ. 3 కోట్లు ఫ్రీజ్ చేశామని చెప్పారు. రవికి ఇంటర్నేషనల్ లింక్స్ ఉన్నాయని, ఈ కేసు ఛేధించేందుకు జాతీయ స్థాయి సంస్థల సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఐ బొమ్మ రవి దగ్గర 50 లక్షల మంది సమాచారం ఉందని వెల్లడించారు. డేటా కలెక్షన్ కోసం ఐ బొమ్మ రవి మాస్టర్ మైండ్ ఉపయోగించాడని సీపీ వివరించారు.

# మృతుల కుటుంబాలకు 5లక్షల ఎక్స్‌గ్రేషియా

- అజారుద్దీన్ నేతృత్వంలో సౌదీకి ప్రభుత్వ బృందం
- అక్కడే అంత్యక్రియలకు ఏర్పాట్లు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయం

**హైదరాబాద్- నీలగిరివార్త:** సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.5లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. సోమవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశమైంది. బాధితులకు అండగా నిలవాలని ఈ భేటీలో ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యేతో పాటు మైనార్టీ విభాగానికి చెందిన ఉన్నతాధికారితో కూడిన ప్రభుత్వ ప్రతినిధి బృందాన్ని సౌదీకి పంపాలనీ కేబినెట్ నిర్ణయించింది. బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలకు మత సంప్రదాయం ప్రకారం అక్కడే అంత్యక్రియలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. బాధిత కుటుంబసభ్యులకు చెందిన ఒక్కో కుటుంబం నుంచి ఇద్దరిని సౌదీ తీసుకెళ్లేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సౌదీలో సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో 45 మంది మరణించారు. వీరంతా హైదరాబాద్ వాసులని తెలంగాణ హజ్ కమిటీ ఒక ప్రకటన వెల్ల డించింది. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని తెలిపింది. హైదరాబాద్‌లోని మొత్తం 4 ట్రావెల్ ఏజెన్సీల ద్వారా నవంబర్ 9న వీరంతా ఉమ్రాకు బయలుదేరి వెళ్లారు. క్కా యాత్ర పూర్తి చేసుకుని వారంతా మదీనాకి వెళ్తున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది ఈ ప్రమాదంలో మరణించారు.

### సౌదీ ప్రమాదంలో విద్యానగర్‌లో విషాదం

- ఒకే కుటుంబానికి చెందిన 18మంది మృతి
- కుటుంబీలకు కిషన్ రెడ్డి, పిసిసి చీఫ్‌ల పరామర్శ

**హైదరాబాద్:** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌లోని విద్యానగర్‌కు చెందిన నజీరుద్దీన్ కుటుంబంలోని 18 మంది మృతి చెందారు. దీంతో ఈ ప్రాంతంలో తీవ్ర విషాదం అలముకుంది. నజీరుద్దీన్ మృతితో స్థానికులు కన్నీరు పెట్టారు. నసీరుద్దీన్ ఓ విశ్రాంత రైల్వే ఉద్యోగి. తన కుటుంబ సభ్యులతో కలిసి మక్కా యాత్రకు వెళ్లారు. అంతలోనే ఈ ఘోర ప్రమాదం వారి కుటుంబాన్ని కబళించింది. విషయం తెలుసుకున్న నసీరుద్దీన్ బంధువులు, స్నేహితులు అతడి నివాసం వద్దకు చేరుకున్నారు. ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. బాధిత కుటుంబ బంధువులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్..



నసీరుద్దీన్ ఇంటికి వెళ్లి ఆయన బంధువులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ఆ దిశగా చర్యలు మొదలు పెట్టినట్లు చెప్పారు.

## సౌదీ అరేబియాలో ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

యాత్రికుల బృందం నవంబర్ 9 న హైదరాబాద్ నుంచిజెడ్డాకు బయలు దేరింది. నవంబర్ 23 వరకు టూర్‌ను ప్లాన్ చేశారు. వారిలో నలుగురు ముందుగానే కారులో మదీనాకు వెళ్లగా, మరో నలుగురు మక్కాలోనే నిలిచిపోయారు. మిగిలిన 46 మంది బస్సులో ప్రయాణం కొనసాగించారు. మదీనా నుండి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో బస్సు చమురు ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఒక్కసారిగా అగ్నిప్రమాదం చెలరేగిందని తెలిపారు. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనగానే మంటలు చెలరేగి బస్సు మొత్తం వ్యాపించాయి. ప్రమాద సమయంలో యాత్రికులంతా నిద్రలో ఉండటంతో మృతుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో సహాయక చర్యలు



కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదంలో అబ్దుల్ షోయబ్ అనే యాత్రికుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అతను ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరణించిన వారిలో మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆసిఫ్‌నగర్ ప్రాంతాల వారూ ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 1.30 గంటల సమయంలో ఈ ఘోర ప్రమాదం జరిగింది. యాత్రికులంతా నిద్రలో ఉండడం వల్ల మరణాలు అధికంగా నమోద య్యాయని అధికారులు భావిస్తున్నారు. ప్రమాద స్థలంలో రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియాలోని జెడ్డా భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. 24 ఏళ్ల మొహమ్మద్ అబ్దుల్ షోయబ్ డ్రైవర్ పక్కన కూర్చోవడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. షోయబ్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి. గాయాల పాలైన షోయబ్‌ను హాస్పిటల్‌లో చేర్చారు. అయితే అతడి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి సమాచారం బయటకు రాలేదు . ప్రమాదంలో షోయబ్ కుటుంబ సభ్యులందరూ చనిపోయినట్టు తెలుస్తోంది.

## గిగ్ వర్కర్లకు ఇక రక్షణ కవచం

మొదటిపేజీ తరువాయి..

కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గిగ్ వర్కర్ల సంక్షేమం, సామాజిక భద్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లును రూపొందించింది. కేబినెట్ ఆమోదం పొందిన ఈ బిల్లు చట్టరూపం దాలిస్తే దేశంలోనే తొలిసారిగా సమగ్ర గిగ్ వర్కర్ల చట్టం తెచ్చిన తొలి రాష్ట్రంగా తెలంగాణ అవతరిస్తుంది. ఇకపై గిగ్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రామిక వర్గంగా గుర్తిస్తుంది. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 3 లక్షల నుంచి 4 లక్షల వరకు గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్లు ఉన్నారు. వీరిలో ఎక్కువ శాతం రవాణా , డెలివరీ, లాజిస్టిక్స్ రంగాల్లో పనిచేస్తున్నారు. వీరు సాధారణంగా వారానికి 7 రోజుల పాటు రోజుకు 10 నుంచి-12 గంటల చొప్పునవర్క్ చేస్తున్నారు. వీరి ఆదాయంలో ప్లాట్‌ఫామ్‌లు 20 నుంచి 30శాతం వరకు కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో వారికి స్థిరమైన ఆదాయం, సామాజిక భద్రత లేకుండాపోవడం ప్రధాన సమస్యగా ఉంది. తాజా బిల్లులో గిగ్ వర్కర్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ కేంద్రంగా 'తెలంగాణ ప్లాట్‌ఫామ్ -ఆధారిత గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ బోర్డు' పేరుతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయనుంది. ఈ బోర్డు గిగ్ వర్కర్ల రిజిస్ట్రేషన్, సంక్షేమ పథకాల అమలు, నిధుల పర్యవేక్షణ బాధ్యతలు చేపడుతుంది. అగ్రిగేటర్లకు చెల్లించే సొమ్ములో 1–2 శాతం వాటాను గిగ్ వర్కర్ల సంక్షేమ నిధికి మళ్లించనున్నారు. దీనికి తోడు ప్రభుత్వం తరఫున సీఎస్ఆర్ ఫండ్స్, విరాళాలు, గ్రాంట్లను ఈ నిధికి అందజేస్తుంది.

## డిసెంబర్ 31 డెడ్‌లైన్

- తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు అల్టిమేటం
- ఎక్కడుంటారో తేల్చుకోవాలని సలహా
- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ
- స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై సీరియస్
- నాలుగు వారాల గడువు విధించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** తెలంగాణ స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడంపై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. కోర్టుధిక్కారంపై నాలుగు వారాల్లోగా జవాబు చెప్పాలని స్పీకర్‌కి దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయి ధర్మాసనం విచారణ జరిపింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమే.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి స్పష్టం చేశారు. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని స్పీకర్ తరఫున న్యాయ వాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది.

# ఎన్నికల ముందు రైతు పథకాలు ఇస్తారా?

- బీహార్ ఎన్నికల్లో గేమ్ చేంజర్‌గా మహిళారోజ్‌గార్ యోజన పథకం
- ఎన్నికలకు ముందు మహిళలకు రూ.2500 అమలు చేస్తారా?
- లోకల్ ఎలక్షన్స్ ముందే రైతుబంధు రైతుభరోసా వస్తాయా!
- తెలంగాణ రాష్ట్రంలోనే మార్గదర్శిగా కేసీఆర్ రైతు బంధు పథకం
- నగదు బదిలీ పథకాల గురించి రాజకీయవర్గాల్లో చర్చనీయాంశం

**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

మహిళా,రైతు పథకాలతో కాంగ్రెస్ రాజకీయ లాభాలు పొందే అవకాశంపై చర్చ వేడెక్కుతోంది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలలో గేమ్ చేంజర్ గా ముఖ్యమంత్రి మహిళా రోజ్ గార్ యోజన పథకాన్ని రాజకీయ విశ్లేషకులు చెబుతున్న నేపథ్యంలో ఇప్పుడు నగదు బదిలీ పథకాలు మరోసారి రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

### తెలంగాణ రాష్ట్రంలోనే రైతు బంధు

తెలంగాణలో సీఎం కేసీఆర్ రైతుబంధు పేరిట 2018ఎన్నికలకు ముందు స్కీమ్ అమలు చేసి అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. అప్పట్లో ఏటా ఎకరాలకు రూ.10వేలు ఇచ్చే రైతు బంధు స్కీమ్ దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అలాంటి నగదు బదిలీ పథకాలను పలు రాష్ట్రాలలో రాజకీయ పార్టీలు అనుసరించే ప్రయత్నం చేశాయి. కేంద్రం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకానికి కూడా రైతుబంధు మార్గదర్శకంగా నిలిచిందంటారు. ఈ పరంపరలోనే నితీష్ కుమార్ సర్కార్ మహిళలకు రూ.10వేల ఆర్థిక సహాయం పథకం కూడా చేరింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూడా రైతు బంధును రైతు భరోసా పేరుతో ఎకరాకు 15వేల చొప్పున ఇస్తామని ప్రకటించి రూ12వేల చొప్పున అమలు చేస్తుంది. అలాగే మహిళలకు మహాలక్ష్మి ఆరు గ్యారెంటీల హామీల కింద రూ.2,500ఆర్థిక సహాయం అందిస్తామని కాంగ్రెస్ ప్రకటించడం జరిగింది. మహాలక్ష్మీ పథకం ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో కీలకంగా పనిచేసింది. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లయినా ఈ పథకం అమలుకు పూనుకోలేదు. ప్రస్తుతానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేని నేపథ్యంలో మహిళలకు ఆర్థిక సహాయం పథకంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెండింగ్ మంత్రం పఠిస్తుంది.




**లోకల్ ఎలక్షన్స్‌కు ముందు రైతు భరోసా వేస్తారా?**

ఇకపోతే తెలంగాణ ప్రభుత్వం త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించిన ఉత్సాహంతో ఇదే ఊపులో స్థానిక ఎన్నికలను కూడా ఎదుర్కోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం తలపోస్తుంది. అయితే గ్రామీణ ప్రాంతాల ఓటర్లలో రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపైన ప్రతికూలత నెలకొని ఉంటే మాత్రం కాంగ్రెస్‌కు చేదు ఫలితాలు ఎదురుకాకతప్పదన్న ఆందోళన కూడా ఉంది.

## డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

ని జరగనున్నాయి. వారోత్సవాల సమయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేబినెట్ నిర్ణయించింది. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా సర్పంచ్ సహా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ర్వహించాల్సి ఉంది. అయితే ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికల తరవాతే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గ భేటీలో చర్చించినట్లు సమాచారం.

## బిజెపి గెలిస్తే ఇవిఎంల ట్యాంపర్

మొదటిపేజీ తరువాయి..

కోసం మాట్లాడుతున్నా.. సీఎం, మంత్రులు, కొంతమంది అవగాహన లేని నాయకులు మాట్లాడుతున్న మాటలు వింటున్నా అని ఎంపీ ఈటల చెప్పారు. జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితంపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. బీజేపీ కార్యకర్తల్లారా.. జూబ్లీహిల్స్ ఎన్నిక ఓడిపోగానే కుంగిపోవద్దని, భవిష్యత్తు మనదే అని అన్నారు.

## బీహార్‌లో బిజెపి ఓట్ చోరీ సుస్పష్టం

మొదటిపేజీ తరువాయి..

విషయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఓటు శాతం తక్కువగా వచ్చి ఎన్డీయే సీట్లు గెలవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బీహార్‌లో ఓట్ చోరీతో ఎన్డీయే కూటమికి సీట్లు వచ్చాయని ఆరోపించారు. ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా బీహార్ లో ఎన్డీయే కూటమికి సీట్లు గెలుచుకుందన్నారు. దేశ భవిష్యత్‌కి విఘాతం కలిగించే విధంగా ఓట్ చోరీ ఉందన్నారు. ఓట్ శాతం మహాఘాట్ బంధన్‌కి ఎక్కువ వస్తే.. ఎన్డీయే కూటమికి సీట్లు పెరిగాయని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.

## పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంభన

మొదటిపేజీ తరువాయి..

ఏం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. మద్ధతు ధర రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే... మంత్రులు, ఎమ్మెల్యేలు జూబ్లీహిల్స్ ప్రచారంలో ఉన్నారని ఫైర్ అయ్యారు.

## చీఫ్ జస్టిస్‌పై దాడి ఘటన

మొదటిపేజీ తరువాయి..

బూటు దాడిని నిరసిస్తూ మందకృష్ణ.. ఆధ్వర్యంలో ధర్నాకు దిగారు. ఈ ధర్నాకు మద్దతు తెలుపుతూ దళిత సంఘాల నేతలు, కార్యకర్తలు భారీగా ఢిల్లీకి చేరుకుని ఆందోళనకు దిగారు. దేశంలోని 30 కోట్ల మంది దళితులపై దాడిగా తాము భావిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. భారత రాజ్యాంగానికి విలువ ఇవ్వకుండా విశ్వాసాలు, ధర్మాల ముసుగులో ఎవరైతే ఎస్సీలపై దాడులకు పాల్పడుతునా న్నరో, అవమానిస్తున్నారో వారిని దళిత సంఘం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ధర్మం, విశ్వాసాల ముసుగులో దళితులపై దాడి చేస్తున్న వారికి గుణపాఠం నేర్పుతామన్నారు.

## సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

మొదటిపేజీ తరువాయి..

మెడికల్ బోర్డ్ కోసం కోట్లాడుతున్నామన్నారు. సింగరేణి గని కార్మికులకు ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని.. 'మీకోసం పోరాటం చేసే మాకు అండగా ఉండాలి అని కోరుతున్నాం' అని కవిత అన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌లు సింగరేణికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రం బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు వేలం వేయడాన్ని ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సింగరేణికి అక్షరాలా రూ.40 వేల కోట్ల అప్పు ఉందని తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

మంగళవారం

18.11.2025


## డి ఎం హెచ్ ఓ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వసంత్ రావు ముదిలి కి తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఘనస్వాగతం

**సంగారెడ్డి నీలగిరి వార్త ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వసంత్ రావు ముదిలికి డి ఎం హెచ్ ఓ తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సుక్కల్ల నాగరాజు, డాక్టర్ శంకర్, సుభాష్ రాతోడ్, కెంపుల రాజు, సుక్కల్ల శ్రీకాంత్, కెంపుల శేఖర్, టి ఎస్ ఎన్ సి సి చైర్మన్ ఐజక్ తదీతరులు పాల్గిన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ముల్కనూర్ ఎస్సై రాజు

**భీమదేవరపల్లి నీలగిరి వార్తన్యూస్ ప్రతినిధి నవంబర్ 17)**




హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజు తన పదవీ బాధ్యతలు స్వీకరించడం తో మండల సమస్యలు పరిష్కారానికి చొరవ చూస్తున్నారు ఇటీవల ముల్కనూరు నుండి కొత్తకొండ వైపు వెళ్లే రహదారిపై విలు వైపులా చెట్లు ఉండడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎస్ఐ రాజు స్వయంగా తొలగించారు దీంతోపాటు ఎల్కతుర్తి నుండి హుస్నాబాద్ కు వెళ్లే రహదారిపై పలు ప్రమాదాలు జరుగుతుండడంతో సిఐ పులి రమేష్ ఎం రాజ్ ఆధ్వర్యంలో తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మత్తు విషయంలో వాహన్ దారులు ప్రయాణిస్తున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉష్కే లారీలు మొరం అధిక లోడుతో అధిక స్పీడుతో వెళ్తూ వాహనదారులు ప్రమాదాలను గురిచేస్తున్న విషయంపై డ్రైవర్లకుతగు సూచనలు వివరిస్తూ ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్పడకూడదని ధరించాలని ప్రమాదాల బారిన పడకూడదని సందర్భంగా తెలిపాడు.

## సౌదీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 42 మంది సజీవదహనం

**మృతుల్లో హైదరాబాద్ మల్లేపల్లి బజార్ ఘాట్‌కు చెందిన 16 మంది..**

మృతులు: రహీమున్నీసా, రహమత్ బీ, షెహనాజ్ బేగం, గౌసియా బేగం, కదీర్ మహ్మద్, మహ్మద్ మౌలానా, షోయబ్ మహ్మద్, సోహైల్ మహ్మద్, మస్తాన్ మహ్మద్, పర్వీన్ బేగం, జకియా బేగం, షౌకత్ బేగం, ఫర్హీన్ బేగం, జహీన్ బేగం, మహ్మద్ మంజూరు, మహ్మద్ అలీగా గుర్తింపు

## సౌదీ బస్సు ప్రమాదంలో రెండు హైదరాబాద్ కుటుంబాలకు చెందిన 15 మంది మృతి

ఒక కుటుంబంలో 8 మంది మరో కుటుంబంలో ఏడుగురు మృతి..ప్రాణాలతో బయటపడిన షోయాబ్ అనే యువకుడు

### మిర్యాలగూడ నియోజకవర్గంలోని ప్రతి రహదారిని

# డబుల్ రోడ్డు చేస్తాం

**మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**మిర్యాలగూడ పట్టణం లో పలు భివృద్ధికార్యక్రమాలకుశంకుస్థాపన**
**250 కోట్లతో హ్యంరోడ్లు.ప్రతిగ్రామ నుండిమండలకేంద్రానికి**
**డబుల్ రోడ్డుమిర్యాలగూడ మెయిన్ కెనాల్ లైనింగ్‌కు**
**రూ 57 కోట్లు మంజూరుఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో**
**ప్రతి కుటుంబానికి 6 కిలోల సన్నబియ్యంబీసీలకు 42**
**శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేస్తున్నాం**





**(ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గంలోని ప్రతి రహదారిని డబుల్ రోడ్డు చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణ ఏర్పాటు చేశామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేస్తున్నామని ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సోమవారం మిర్యాలగూడ పట్టణం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. 74 కోట్ల రూపాయలతో శెట్టిపాలెం, అవంతిపురం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి, 31 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి పనులు ప్రారంభించారు.అలాగే 15 కోట్లతో మిర్యాలగూడ, తడకమళ్ల రహదారి అభివృద్ధి, 5 కోట్లతో నిర్మించిన కేఎన్ఎం డిగ్రీ కాలేజీ అదనపు భవనం, 2.25 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కాలేజీ అదనపు తరగతి గదులను మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో సాగునీరు అందించే ఆయకట్టులో ఎక్కడా సమస్యలు లేకుండా నీరు అందిస్తామని, ప్రారంభించిన అన్ని ఎత్తిపోతల పథకాలను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.

**ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 6 కిలోల సన్నబియ్యం**

ఏ రాష్ట్రంలోలేని విధంగా తెలంగాణ లో ప్రతి కుటుంబానికి 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నామని, గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తాము అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని తెలిపారు. మిగిలిన వారికి కూడా రేషన్ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు.ధాన్యం సేకరణలో భాగంగా ప్రతి గింజను కొనుగోలు చేసి, ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో 72 గంటల్లోపే నిధులు జమ చేస్తున్నామని, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల మేలు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసినట్టు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నదని వెల్లడించారు. మిర్యాలగూడ మెయిన్ కెనాల్ లైనింగ్‌కు 57 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. దుబ్బతండా, రావులపెంటశాంతినగర్,చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి 24 కోట్ల రూపాయలు, ఫీడర్ చానల్ల నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు అందిస్తున్నట్టు చెప్పారు. నిర్మాణంలో ఉన్న ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

**250 కోట్లతో హ్యంరోడ్లు.ప్రతిగ్రామ నుండిమండలకేంద్రానికిడబుల్ రోడ్డు**

మిర్యాలగూడ నియోజకవర్గంలో 250 కోట్లతో హ్యం రోడ్లను మంజూరు చేసి, ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి డబుల్ రోడ్లను నిర్మిస్తున్నామని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి 450 కోట్లు, దేవరకొండ నియోజకవర్గానికి 350 కోట్ల హ్యం రోడ్లకు త్వరలో టెండర్లు పిలుస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 65 వేల కోట్ల రూపాయలతో తెలంగాణ చరిత్రలో ఎప్పుడూలేని విధంగా ఆర్అండ్ బి రహదారి పనులు చేపడుతున్నట్టు తెలిపారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్, విజయవాడ రహదారిని 10,500 కోట్లతో, హైదరాబాద్, చిట్యాల రహదారిని 7,600 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్టు ప్రకటించారు. నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఆర్అండ్ బీ చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర రావు, కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అడిషనల్ ఎస్పీ రమేష్, డీఎస్పీ రాజశేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు మినిమమ్ రూ. 3 నుంచి 5 లక్షల వసూళ్లు

**సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అవినీతి దందా!ఏసీబీ దాడుల్లో వెలుగులోకి?సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో,లంచం ఇవ్వనిదే అడుగు పడని పరిస్థితి? అంతా బయటవ్యక్తులతోనే వసూల్ రాజాలు డాక్యుమెంట్ రైటర్లే! అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాకొంత మొత్తం ఇచ్చుకోవాల్సిందే! డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ వ్యక్తుల కనుసన్నల్లోనే పనులుసబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఏరియాను బట్టి మారుతున్న లంచాల రేటు కప్పం కట్టకపోతే ఫైలుముందుకు కదలదని,ముందే హెచ్చరికలు ఒక్కరోజు తనిఖీలతోనే రిజిస్ట్రార్ ఆఫీసుల సిబ్బంది బెంబేలు ఏసీబీ దాడులతో మూకుమ్మడిగా సెలవులో వెళ్తామని హెచ్చరికలు**

**చెన్నూరిఅన్వేషి (నీలగిరివార్త ప్రత్యేక ప్రతినిధి)**

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అక్రమార్కులు ఏకంగా ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్‌ను సృష్టించి రూ.కోట్లు కొల్లగొడుతున్నారని ఏసీబీ దాడుల్లో వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో కేవలం కొన్ని గంటల పాటు జరిగిన తనిఖీల్లోనే అధికారుల అక్రమ సంపాదన చూసి ఏసీబీ అధికారులు సైతం విస్తుపోయినట్టు తెలుస్తున్నది. కొన్ని కీలక ప్రాంతాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లోని సిబ్బంది స్థానిక రాజకీయ నాయకులు, దళారులు, డాక్యుమెంట్ రైటర్లతో కలిసి రోజుకు కనీసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు అక్రమంగా ఆర్జిస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు.భూముల రిజిస్ట్రేషన్, మార్కెట్ విలువ నిర్ధారణ వంటి అత్యవసర పనులకు కూడా సాధారణ ఫీజు కంటే అదనంగా పెద్ద మొత్తంలో ముడుపులు సమర్పించుకోవాల్సి వస్తోందని తేల్చారు. ఈ దందా అంతా కూడా కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ వ్యక్తులు, డాక్యుమెంట్ రైటర్ల కనుసన్నల్లోనే అత్యంత పకడ్బందీగా సాగుతోందని తెలుస్తున్నది. ఆఫీసు బయట కూర్చునే కొందరు ప్రైవేట్ వ్యక్తులే లోపల జరిగే ప్రతి లావాదేవీని, రేటును శాసిస్తున్న పరిస్థితి నెలకొందని చెప్తున్నారు.లంచం డబ్బులు ఎక్కడా రికార్డుల్లో కనిపించకుండా, కేవలం కోడ్ భాషలో వ్యవహారాలు నడుపుతూ, లంచం మొత్తం సేకరించిన తర్వాతే పత్రాలు ముందుకు కదిలేలా వారు తమదైన వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని తనిఖీల్లో తేలింది. దీంతో ఆఫీస్ సిబ్బంది, రిజిస్ట్రేషన్తో సంబంధం ఉన్న వ్యక్తులు కాకుండా ఇతరులను రిజిస్ట్రార్ ఆఫీసుల్లోకి రాకుండా నియంత్రించాలని ప్రభుత్వం భావిస్తున్నది.

**సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఏరియాను బట్టి మారుతున్న లంచాల రేటు**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉన్న ప్రాంతాన్ని బట్టి ఈ లంచాల రేటు కూడా మారుతోందని తెలుస్తోంది. నగరాలు, శివారు ప్రాంతాల్లో ఉన్న విలువైన భూముల రిజిస్ట్రేషన్లలో దోపిడీ మరింత అధికంగా ఉందని చెప్తున్నారు. కొన్నిచోట్ల ఎలాంటి లిటిగేషన్ లేని సాధారణ రిజిస్ట్రేషన్‌కు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు లంచంగా తీసుకుంటున్నారని.. మరికొన్నిచోట్ల ఈ మొత్తం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు కూడా చేరిందని పేర్కొంటున్నారు. అంటే, ఒక సామాన్య మధ్యతరగతి వ్యక్తి తన జీవితంలో అతి ముఖ్యమైన ఆస్తిని రిజిస్టర్ చేసుకోవాలంటే, చట్టబద్ధమైన ఫీజుతో పాటు అదనంగా వేల రూపాయలు అక్రమార్కులకు ముట్టజెప్పాల్సిన దుస్థితి ఉందన్న ఆరోపణలు ఉన్నాయి.ఏదైనా భూమికి చిన్నపాటి లిటిగేషన్ (వివాదం) ఉన్నా, లేదా నిబంధనల విషయంలో కొంత సడలింపు అవసరమైన పనులు చేయించుకోవాలన్నా పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని అలాంటి కేసుల్లో లంచం మొత్తం వేలల్లో కాకుండా ఏకంగా లక్షల రూపాయల్లో ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. అధిక మొత్తంలో లంచం తీసుకుని చట్టాన్ని, నిబంధనలను సైతం పక్కన పెట్టి రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయ అండదండలు ఉన్న కొందరు డాక్యుమెంట్ రైటర్లు, దళారులు ఈ లంచాల దందాను నడిపిస్తూ, వసూలు చేసిన మొత్తాన్ని అధికారులు, సిబ్బందికి పంచుతున్నట్లు తెలుస్తోంది.




**అంతా బయటవ్యక్తులతోనే వసూల్ రాజాలు డాక్యుమెంట్ రైటర్లే!**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది తమ సొంత కార్యకలాపాలు నిర్వహించడం కంటే, ఈ డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ దళారుల మాటే శిరోధార్యంగా పనిచేయడం ఏసీబీ దాడుల్లో గుర్తించింది. రిజిస్ట్రేషన్ పత్రాలను తయారు చేయడం నుంచి, ఆ పత్రాలను సబ్ రిజిస్ట్రార్ వద్దకు తీసుకెళ్లి సంతకాలు చేయించడం వరకు ప్రతి దశలోనూ ఈ ప్రైవేట్ వ్యక్తులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఒక డాక్యుమెంట్ రైటర్ ఏకంగా తన రోజువారీ సంపాదన లక్షల్లో ఉందని, ఇందులో అధికారులకు ఇచ్చే వాటాయే అధికమని స్వయంగా ఒప్పుకున్నట్లు ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి.

**సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో,లంచం ఇవ్వనిదే అడుగు పడని పరిస్థితి**

ఇది కేవలం ఒక కార్యాలయం పరిస్థితి మాత్రమే కాదని,రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ల శాఖలో ఇదే తరహా వ్యవస్థ పాతుకు పోయిందని తాజా దాడుల ద్వారా స్పష్టమైంది. అయితే, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో, సబ్ రిజిస్ట్రార్ ఇండ్లలో ఏసీబీ దాడులు, తనిఖీలు ఇలాగే కొనసాగితే విధులకు హాజరుకాకుండా మూకుమ్మడిగా సెలవుపై వెళ్తామని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది ఏకంగా ప్రభుత్వానికే హెచ్చరికలు చేస్తుండటం గమనించదగ్గ విషయం.

**అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాకొంత మొత్తం ఇచ్చుకోవాల్సిందే!**

చట్టబద్ధంగా, ఎలాంటి వివాదాలు లేకుండా ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నా లంచం ఇవ్వనిదే అడుగు ముందుకు పడని పరిస్థితి రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నెలకొందని చెప్తున్నారు. భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు అన్నీ సరిగ్గా ఉన్నా, భూమికి ఎలాంటి లిటిగేషన్ లేకపోయినా రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ముందుగానే లంచం రేటు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నారని తెలుస్తున్నది. రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వచ్చిన వారు దీని గురించి డాక్యుమెంట్ రైటర్లను అడిగితే,అన్నీ సరిగ్గా ఉన్నాయి కదా? అని అనుకోవడానికి లేదు. అన్ని పత్రాలు ఉన్నా,ప్రతి రిజిస్ట్రేషన్ కు కొంత మొత్తం ఇచ్చుకోవాల్సిందే అనే సమాధానం వస్తోందని అంటున్నారు.









**కప్పం కట్టకపోతే ఫైలుముందుకు కదలదని,ముందే హెచ్చరికలు**

ఈ కప్పం కట్టకపోతే ఫైలుముందుకు కదలదని, చిన్న చిన్న అభ్యంతరాలు పెట్టి రిజిస్ట్రేషన్‌ను రోజుల తరబడి నిలిపివేసే ప్రమాదం ఉందని వారు ముందే హెచ్చరిస్తున్నారని పద్ధతి ప్రకారం అంతా ముందే చెప్పి, లంచాన్ని వసూలు చేసి, ఆ తర్వాతే పని మొదలుపెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# చనిపోయిన కార్మిక కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

పటాన్ చెరువు నియోజక వర్గం లోని సుల్తాన్ పూర్ ఇండస్టీ ఐటీ పార్క్ ఏరియాలో "ఎం గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ లో గత నాలుగు నెలల నుండి వెంకటేష్ అనే కార్మికుడు గత నెలల నుంచి కంపెనీ లో పనిచేసే వారు, కంపెనీ పని చేస్తున్న టైంలో జాగ్రత్తలు సేఫ్టీ అలాంటివి ఏమి పట్టించుకోకుండా జెసిబి ట్యాంకు నందు డీజిల్ పోయడానికి జెసిబి బొక్కన లో ఎక్కించారు దాంతో అకస్మాత్తుగా జెసిబి బొక్కన పై నుండి కింద పడిపోయి మెదడుకు తీవ్ర గాయం అవ్వడంతో అక్కడున్న కార్మికుల యజమాన్యం వెంటనే దగ్గర్లో ఉన్న ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది... ఇంకా మెరుగైన వైద్యం కోసం బేగంపేట్ లో ఉన్న వెల్నెస్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు.. వెంకటేష్ భార్య స్రవంతి అతను తొందరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని స్రవంతి ఎక్కడెక్కడ ఆస్పత్రికి తీసుకెళ్ళింది అయినా ఫలితం లేదు అతను మల్లారెడ్డి హాస్పిటల్ నుంచి ఇంటికి వెళ్ళాక ఒక మూడు రోజుల్లో ఇంటిదగ్గర చని పోవడం జరిగింది...కార్మికుడి భార్య స్రవంతికి పలుమార్లు కంపెనీ యాజమాన్యం నీ ఎన్నిసార్లు అడిగినా స్రవంతి కుటుంబం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి విసుగు చెందిన స్రవంతి కుటుంబ సభ్యులు కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి



తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించాడు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "ఎం గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి చనిపోయిన కార్మికుని కుటుంబానికి రావలసిన నష్టపరిహారం హాస్పటల్ ఖర్చులు మూడు లక్షల రూపాయలు, అలాగే చనిపోయిన కుటుంబ సభ్యుల భార్యా పిల్లలకి (6,50,000) రూపాయలు, మొత్తం కలిపి (9,50,000) రూపాయలు, చనిపోయిన కార్మికుని కుటుంబానికి చెక్కు రూపంలో అందజేశారు.. కార్మికుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

# పిల్లలు ఇష్టంగా విద్యను అభ్యసించడంలో ప్లే స్కూల్స్ ఎంతగానో ఉపయోగపడతాయి

**"యూరో కిడ్స్" ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి గండి మైసమ్మ చౌరస్తాలో కుకుడ ఆంజనేయులు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "యూరో కిడ్స్" ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , నర్సాపూర్ శాసన సభ్యులు సునీతా లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్లే స్కూల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పిల్లలు ఇష్టంగా విద్యను అభ్యసించడంలో, విద్యాబోధనను ప్రారంభించడంలో ప్లే స్కూల్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఫిలాసఫీలో డాక్టరేట్ పొందిన యురో కిడ్స్ చైర్మన్ కుకుడా ఆంజనేయులు గారిని ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు కోల్తూరి మల్లేష్, ట్రప్ప సభ్యులు రామేశ్వర్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, వినోద్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# హెడ్ మాస్టర్ పదవీ విరమణ కార్యక్రమంలో

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల కొండాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో హెచ్ఎం శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో కలిసి శాలువతో ఘనంగా సత్కరించిన కార్పొరేటర్ ఈసందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులు శేగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయంగా గుర్తుండి పోతాయన్నారు. 35 సంవత్సరాలు సుదీర్ఘ కాలంలో వెలకట్టలేని సేవలందించి, ఎలాంటి మచ్చ లేకుండా ఒక క్రమశిక్షణతో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దక్కించుకుని ఎలాంటి చెడ్డపేరు లేకుండా కృషి చేసినటువంటి వారికి, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వృత్తి



ధర్మమే సమాజంలో గుర్తింపునిస్తుందని వారి శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పి.ఆర్.టీ.యు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ రెడ్డి, మండల పి.ఆర్.టీ.యు అధ్యక్షులు హనుమంతు, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, కొండాపూర్ ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, పి.ఆర్.టీ.యు నాయకులు శివరాజ్, అనంత్ రెడ్డి, నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సూరారం లో ఘనంగా "అయ్యప్ప మహా పడిపూజ"

**ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 129 – సూరారం డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఆ హరిహరసుతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హరిహర సుతుడు అయ్యప్ప దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అమృత రెడ్డి, రాఘవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి లేని సమాజం నిర్మిదాం

**సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెలు శ్రీనివాస్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

బాచుపల్లి మండల పరిధిలో విచ్చలవిడిగా గంజాయి సేవించు అనేక ప్రాంతాలలో కత్తులతో దాడులు జరుగుతున్నాయి. ఆ దాడులను అరికట్టాలని అని సీపీఐ ఆధ్వర్యంలో బాచుపల్లో సీఐ సి. సతీష్ కి పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ గృహ కల్ప, డబుల్ బెదురూమ్ అనేక ప్రాంతాలలో గంజాయి సేవించే వారి సంఖ్య రోజు పెరుగుతుంది అని గుర్తు చేశారు. గంజాయి సేవించడం వల్ల మతిస్థిమితం లేక నేటి యువత అనేక దారుణలకు పాల్పడుతున్నారు అని అన్నారు. ఇందుకు సాక్షంగా గత కొద్దీ రోజుల క్రితం జాగతగిరిగుట్ట లో పట్టపగలే నడిరోడ్డు పై కత్తులతో దాడిచేసుకున్నారు అని, అలాగే నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లో దాడులు జరిగాయి అని అన్నారు. నేటి యువతను తల్లి,తండ్రులు ప్రతి రోజు గమనిస్తూ ఉండాలి. ఒకవేళ పిల్లలు గంజాయికి బానిస అయ్యారు. అని తెలిస్తే వెంటనే వారు అదుపులో పెట్టి గంజాయి సేవించకుండా తల్లి తండ్రులు చర్యలు తీసుకోవాలని అని అన్నారు. అలాగే పోలీస్ అధికారులు ఇక్కడ గంజాయి బ్యాచులు వున్నారో అక్కడ గస్తీలను పెంచాలి. తనిఖీ ప్రతి రోజు జరగాలి. మేము కూడా సీపీఐ పార్టీగా స్థానిక అన్ని పార్టీ నాయకులను కలిసి అఖిలపక్షంగా ఏర్పాటు అయి అన్ని పార్టీలను కలుపుకొని గంజాయి లేని సమాజానికి నిర్మించే విదంగా చార్యలు తీసుకుంటాము అన్ని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం సీపీఐ నాయకులు ఆశి. యాదయ్య , పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# లెనిన్ నగర్లో స్ట్రీట్ లైట్ ను ఏర్పాటు చెయ్యండి

**ప్రజావాణిలో సీపీఐ నాయకులు వినతి.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

గాజులరామరం సర్కిల్ లెనిన్ నగర్ సి బ్లాక్ చౌరస్తా లో వీధి దీపాలు లేకపోవడం వల్ల రాత్రి సమయంలో మహిళలు అక్కడి నుండి వెళ్ళడానికి ఇబ్బంది పడుతున్నారని, పోకిరీలు గంజాయి మందు సేవించి అర్ధరాత్రి సమయంలో గొడవలు అల్లర్లు సృష్టిస్తూ భయాన్ని సృష్టిస్తున్నారని కావున అక్కడ స్ట్రీట్ లైట్ ఇమాస్ లైట్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శి స్వామి,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి సధనంద్,సాయిలు ,కుమార్,సత్యం,రవి,మధు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణలో మరింత పెరగనున్న చలి తీవ్రత

**ఎముకలు కొరికే చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న జనం**
**ఉదయం వేళల్లో భారీగా పొగమంచు కురుస్తున్న పరిస్థితి**
**రాష్ట్రంలో ఏడుజిల్లాల్లో చలిగాలులు వీస్తాయని హెచ్చరించిన ఐఎండీ**
**కనిష్ట ఉష్ణోగ్రతలు నాలుగు నుండి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణవ్యాప్తంగా చలితీవ్రత పెరిగింది. ఎముకలు కొరికే చలికి జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కొన సాగుతోంది. ఉదయం వేళల్లో భారీగా పొగమంచు కురుస్తున్నది. దానికి తోడు చలిగాలులు వీస్తుండడంతో జనం అల్లాడు తున్నారు. ఈ క్రమంలో వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల రెండురోజులు తెలంగాణలో అక్కడక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగు నుంచి ఐదు డిగ్రీల వరకు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ చలిగాలులు వీస్తాయని హెచ్చరించింది. మంగళవారం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో శీతలగాలులు వీచే ఛాన్స్ ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ఆ తర్వాత రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని చెప్పింది. ఇదిలా ఉండగా



గడిచిన 24 గంటల్లో పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీ సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైందని వాతావరణశాఖ తెలిపింది. రాగల రెండు రోజులు చలి తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణశాఖ హెచ్చరించింది. అదే సమయంలో హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సోమవారం ఉదయం ఈ సీజన్‌లోనే ఉష్ణోగ్రతలు కనిష్టానికి పడిపోయాయని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్ యూనివర్సిటీ పరిధిలో 8.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు ఐనట్లు పేర్కొంది. రాజేంద్రనగర్‌లో10 కంటోన్మెంట్‌లో 11.2, మారేడ్‌పల్లిలో 11.5, కుత్బుల్లాపూర్‌లో 12, గచ్చిబౌలిలో 12 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయని సోమవారం రాత్రి సైతం చలి కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం ఉదయం సైతం ఇలాంటి పరిస్థితులే ఏర్పడే అవకాశాలున్నాయని హెచ్చరిం చింది.

# చేరువింటి శివాలయంలో దీపార్చన

**- భారీగా తరలి వచ్చిన భక్తులు - ఘనంగా ఏర్పాట్లు**

**తాండూరు,నవంబర్ 17 నీలగిరివార్త:**

చేరువింటి శివాలయంలో దీపార్చన కనుల పండువగా కొనసాగింది. తాండూరు పట్టణంలోని చేరువింటి శివాలయం లో కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో ఆలయ నిర్వాహకులు జొన్నల బస్వరాజ్, వాలి శాంత్ కుమార్, శ్రవణ్ కుమార్ సమక్షంలో దీపార్చన చేపట్టారు. మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆలయంలో పూజల అనంతరం దీపార్చన చేపట్టారు. అంగరంగ వైభావంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. రాత్రి వేళ భక్తుల సందడి కొంసాగింది.



# కొప్పుల వెలమ సంక్షేమ సంఘం, శ్రీ వాల్మీకి మహర్షి సంఘం, రజక సంక్షేమ సంఘం కార్తీకమాసం వనభోజనాలలో

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఎచ్ఎంటి కాలనీలో కొప్పుల వెలమ సంక్షేమ సంఘం, శ్రీ వాల్మీకి మహర్షి సంఘం, రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాసం వనభోజనాలలో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొన్నారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అన్ని కులాలు ఐక్యమాత్యంగా ఉండటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల వెలమ సంక్షేమ సంఘం, శ్రీ వాల్మీకి మహర్షి సంఘం, రజక సంక్షేమ సంఘం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్పీతో నేరుగా మాట్లాడండి! 'డైల్ యువర్ ఎస్పీ' కార్యక్రమం మొదలు

## వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఈ రోజు 'డైల్ యువర్ ఎస్పీ' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభించిన మొదటి రోజే ఈ కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభించింది. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధి నుండి మొత్తం 26 కాల్స్ వచ్చాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల్లో మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు, మాడిఫైడ్ సైలెన్సర్లతో కూడిన వాహనాల ద్వారా ఇబ్బందులు,అక్రమ ఇసుక రవాణా, అక్రమ ఎర్రమట్టి రవాణాకు సంబంధించిన ఫిర్యాదులు. భార్యాభర్తల మధ్య గొడవలు, వ్యక్తిగత సమస్యలు, పొలాలలోకి అక్రమంగా ప్రవేశించడం, మండల కేంద్రాలలో ట్రాఫిక్ సమస్యలు మొదలగు అంశాలపై ఫిర్యాదులు నమోదయ్యాయి."ప్రజలు తమ ఫిర్యాదులను నమోదు చేయడానికి సుదూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ఫోన్ ద్వారానే అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది," అని తెలిపారు. ప్రతి సోమవారం, ఉదయం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు జిల్లా ఎస్పీ స్వయంగా ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటారు. జిల్లా ఎస్పీని సంప్రదించడానికి 08416 255601 నెంబర్ కు సంప్రదించాలని, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇట్టి విషయాలపైనా తక్షణమే చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన సేవలందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని ఎస్పీ హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లాలో రోడ్ల సమస్యను పరిష్కరించాలి

**వామపక్షాల ఆధ్వర్యంలో రోడ్లు భవనాల జిల్లా కార్యాలయం ముట్టడి.**

**జిల్లాలో గుంతల మయమైన రోడ్లన్నీటిని పూడ్చివేసి నాణ్యమైన రోడ్లను నిర్మాణం చేయాలని వామపక్షాల డిమాండ్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఆర్ అండ్ బి కార్యాలయం ముట్టడి సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై మహేందర్, సిపిఐ జిల్లా నాయకులు ఈ గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ జిల్లాలో అతి తీవ్రమైన రోడ్ల సమస్యను వెంటనే పరిష్కరించడంలో పాలకవర్గాలు విఫలమవుతున్నాయని అను నిత్యం రక్తపాతం అవుతున్న వికారాబాద్ జిల్లా రోడ్లను బాగు చేయాలని జిల్లా అను సంధానం చేస్తూ ఉన్నటువంటి ప్రధాన రహదారులను మరియు గ్రామాలకు, మండల కేంద్రాలకు వెళ్లే రోడ్లను బేషరతుగా మరమ్మలు చేయాలని వికారాబాద్ జిల్లా మీదుగా జాతీయ రహదారిని మరియు జిల్లాలో పెండింగ్లో ఉన్న వివిధ బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రోడ్ల విషయంలో స్థానిక ఎంపీ మరియు మంత్రులు ఎమ్మెల్యేలు కాలయాపన చేస్తూ ప్రజలను మభ్య మా అబ్బాయి పెట్టడం కాదు తక్షణ పరిష్కారం వెతకాలి. ముఖ్యమంత్రి నియోజకవర్గం డెవలప్మెంట్ కోసం వేసినటువంటి "కడ"(కొడంగల్ రూరల్ డెవలప్మెంట్ అథారిటీ) ని జిల్లా మొత్తానికి విస్తరించేలా (వికారాబాద్ జిల్లా రూరల్, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) నీ ఏర్పాటు చేసి దానికోసం ప్రత్యేకమైన నిధులు కేటాయించి జిల్లా మొత్తాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేవలం కొడంగల్ కోసం కాకుండా జిల్లా మొత్తం అభివృద్ధి కోసం దృష్టి పెట్టాలని అన్నారు. జిల్లాల అవసరమైనటువంటి రోడ్లన్నింటినీ గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపానాకన పనులు పూర్తి చేసేలా అధికారులను




ఆదేశించాలి. జిల్లాలో చాలావరకు గ్రామాలలో, మున్సిపాలిటీలలో సిసి రోడ్లు అవసరం లేకపోయిన మంచిగా ఉన్న రోడ్లను తవ్వి మరి కొత్త రోడ్లన్నీ ఏర్పాటు చేస్తున్నారు అవసరమైనటువంటి ప్రధాన రహదారులను బాగు చేయడం లేదు. రోడ్ల కోసం కాంట్రాక్టర్ల కాంట్రాక్టర్ల కోసం రోడ్ల అర్థం కాని పరిస్థితి వికారాబాద్ జిల్లాలో కొనసాగుతుంది ఇది సరైన విధానం కాదని అవసరం ఉన్నచోట్లనే నూతన రోడ్ల పనులు ప్రారంభించాలి. జిల్లాకు ముఖ్యమైన ప్రధాన రోడ్లను మొదటి ప్రాధాన్యతగా గుర్తించి వాటిని వెంటనే పూర్తి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వై గీత, బి మల్లేష్, సతీష్, అక్బర్, సుదర్శన్, లాలయ్య, నర్సింలు పాల్గొన్నారు

# జాతీయ నాయకురాలు కి ఘన స్వాగతం పలికిన శ్రీజ్యోతి భీమ్ భరత్

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.వీరితో పాటుగా తదితర నాయ కురాళ్లు , అభిమానులు పాల్గొన్నారు.

# శిల్పాకళా వేదికగా ప్రేక్షకులను అలరించిన నాట్యతోరణం కార్యక్రమం

**ఐదురకాల నృత్యరీతులు..**

**జుగల్‌బందీ కరతాళ ధ్వనులతో**

**నిండిపోయిన శిల్పకళావేదిక..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త :**

ఒకటి కాదు.. రెండు కాదు.. ఐదు రకాల నృత్య రీతులతో పాటు జుగల్‌బందీని కూడా కలగలిపి ప్రదర్శించిన నాట్యాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత ఐదు సంవత్సరాలుగా అమృత కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ నృత్యపండుగ.. హైటెక్ సిటీ లోని శిల్పకళావేదికలో ఆదివారం నగర వాసులను అలరించింది. సాయంత్రం 4 గంటల నుంచి దాదాపు రెండున్నర గంటల పాటు భరతనాట్యం, కూచిపూడి, కథక్, మోహినీఅట్టం, ఒడిస్సీ, జుగల్‌బందీ రీతులను పలువురు నర్తకులు, నర్తకీమణులు ప్రదర్శించారు. 40 మందికి పైగా నాట్యకారులంతా అత్యంత హృద్యమైన రీతుల్లో నాట్యభంగిమలు చూపించడంతో శిల్పకళావేదిక మొత్తం కరతాళధ్వనులతో నిండిపోయింది. ఈ సందర్భంగా అమృత కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రాజేష్ పగడాల మాట్లాడుతూ అశేష ప్రేక్షకాదరణ వల్లే మేం నాట్యతోరణం కార్యక్రమాన్ని ఇన్నేళ్లుగా హైదరాబాద్ నగరం లో నిర్వహించగలుగుతున్నాం. ఇది మాకు మరో మైలురాయి. ఇన్నాళ్ల పాటు చేసిన ప్రయత్నాలు, ఎన్నో రాత్రులు చేసిన కృషి, రిహార్సల్స్, ప్రణాళిక.. ఇవన్నీ కలిపి గుదిగుచ్చిన మాలగానే ఈ నాట్యతోరణం రూపొందింది. అందుకే.. మీ అందరికీ కృతజ్ఞతతో, రెట్టించిన ఉత్సాహంతో ప్రేక్షక మహాశయులందరినీ మా ఐదో వార్షిక కార్యక్రమం నాట్య తోరణానికి సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాం. ఈ రోజు మేం చూపిస్తున్నది కేవలం నాట్యాలు మాత్రమే కాదు.. ఐదేళ్ల నిబద్ధత, ఎదుగుదల, సమిష్టి విజయాలు. మేం తొలిసారి నాట్యతోరణాన్ని రూపొందించినప్పుడు మా లక్ష్యం మీద మాకు చాలా స్పష్టత ఉంది. ఇది కేవలం మరో నృత్య కార్యక్రమంగా మిగిలిపోకూడదని, మన సంప్రదాయాన్ని గౌరవించే వేదికగా ఉండాలని, విభిన్న కళారూపాలను ఒక చోటుకు తీసుకురావాలని, యువ నృత్య కళాకారులు తగిన గౌరవాన్ని పొంది తమ ప్రతిభను కనబర్చడానికి ఒక వేదిక ఇవ్వాలని భావించాం, సాధించాం. ఒక ఆలోచనతో కూడిన ప్రయోజనాన్ని.. అత్యంత ప్రభావం చూపగల ఒక సంస్థగా మారిస్తే అదే అమృత కల్చరల్ ట్రస్ట్ అయ్యింది" అన్నారు. అమృత కల్చరల్ ట్రస్ట్ ట్రస్టీ భార్గవి పగడాల మాట్లాడుతూ, "ఈ ఐదేళ్లలో మేం 700 మందికి పైగా యువ నృత్యకారులు, ఏడు రకాల నృత్యరీతులకు అవకాశం కల్పించాం. ప్రతియేటా 50కి పైగా నృత్య పాఠశాలలు, 25 మందికి పైగా విశిష్ట గురువులు మా వేదికను, మా లక్ష్యాన్ని నమ్ముతున్నారు. ఈ కొత్త అధ్యాయంలోకి అడుగుపెడుతున్న అమృత కల్చరల్ ట్రస్టు.. తన లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించి, ఎంతో ఉత్సాహంగా ముందడుగు వేస్తోంది. రాబోయే ఐదేళ్లలో మరిన్ని నగరాల్లో, మరిన్ని పాఠశాలల్లో, మరింత మంది యువ కళాకారులకు అవకాశం కల్పించాలన్నది మా లక్ష్యం. సంప్రదాయ నృత్యకళపై ఆసక్తి ఉన్న ప్రతి




ఒక్కరికీ ఒక వేదిక కల్పిస్తాం. ప్రతియేటా కేవలం నృత్య కార్యక్రమాలే కాక వర్క్‌షాప్‌లు, మాస్టర్ క్లాస్‌లు, శిక్షణ కార్యక్రమాలు, ఏడాదంతా నేర్చుకునే అవకాశాలు అందిస్తాం. స్కాలర్‌షిప్‌లు, మెంటార్‌షిప్‌ల ద్వారా యువ కళాకారులకు తమ కళా ప్రయాణంలో మద్దతు ఇస్తాం. గురువులు, నృత్య పాఠశాలలు, సాంస్కృతిక సంస్థలతో అనుబంధంతో మరింత ప్రభావం చూపే కార్యక్రమాలు నిర్వహిస్తాం. నాట్య తోరణాన్ని ఒక జాతీయ సాంస్కృతిక గుర్తింపుగా మారుస్తాం. యువ కళాకారులకు దేశంలోనే అత్యంత గౌరవప్రదమైన వేదికపై తమ కళను ప్రదర్శించే అవకాశం ఇస్తాం. ఐదేళ్ల క్రితం తొలిసారి మేం నాట్యతోరణం నిర్వహించిన రోజు ఇప్పటికీ గుర్తుంది. ఒక చిన్న బృందం ఎంతో ఉత్సాహంతో ఆరోజు ముందుకొచ్చింది. అప్పటికి పెద్ద వేదిక లేదు, వందలమంది నృత్యకారులు లేరు. ఉన్నదంతా రెట్టించిన ఉత్సాహం, మా మీద మాకు నమ్మకమే. ఇప్పుడు గౌరవనీయులైన గురువుల చేతుల్లో రూపొందిన కొత్తతరం కళాకారులు, ఇన్ని వందల మంది ప్రేక్షకుల ఆదరణ, తమ ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్న యువ కళాకారులు, తమ పిల్లల ఎదుగుదలను చూసి ఆనందబాష్పాలు రాలుస్తున్న తల్లిదండ్రులు, నాట్యతోరణానికి అపార మద్దతు ఇస్తున్న ఇంతమంది పెద్దలు అందరూ మాతో ఉన్నారు. మీ ఆదరాభిమానాలు సదా మాతో ఉండాలని ఆశిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చంద్రశేఖర్, అదనపు డీజీపీ అనిల్ కుమార్, ఆచార్య కళాకృష్ణ, సంగీత నాటక అకాడమీ అవార్డు విజేత దీపికారెడ్డి, మైహోం గ్రూప్ వైస్ ఛైర్మన్ జూపల్లి జగపతిరావు, సాయి సిల్క్స్ కళామందిర్ వ్యవస్థాపకుడు, ఎండీ చలవాది ప్రసాద్, కేఫ్ నీలోఫర్ ఛైర్మన్ అనుముల బాబూరావు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రొఫెసర్ ఉషారామన్, పీఆర్ డిజైన్ హౌస్ సీఎండీ పార్వతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సోమవారం వికారాబాద్ గంగారం సాయి బాబా కాలనీ నందు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్ కొత్త గడి జిల్లా పరిషత్ హై స్కూల్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నన భోజనాన్ని పరిశీలించారు. ఈరోజు మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంట కి ఉపయోగించే వంట సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి ప్యానల్ పని విధానాన్నిపరిశీలించారు. స్టోర్ రూమ్ ని పరిశీలించి బియ్యం నాణ్యత ను చెక్ చేశారు. తాజా కూరగాయల తో విద్యార్థులకు భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని, అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పదవ తరగతి లో అన్ని సబ్జెక్ట్ లలో ఎంత మేరకు పోర్షన్ జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు అందరూ కూడా ఇప్పటి నుండే పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ఎం ఇ ఓ బాబు సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



# పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం - భీమ్ భరత్"

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శంకర్ పల్లీ మండలం చందిప్ప గ్రామ వాసి, మొగులయ్య , లక్ష్మీ లి వారికి ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన లి"ఇందిరమ్మ ఇంటిని" చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ప్రారంభించి వారికి నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపి ఆయా దంపతులకు నూతన వస్త్రాలు సమర్పించారు..ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... సొంతిల్లు ఓ భరోసా మనకంటూ ఓ గూడు ఉంటే ఆ నీడన కారం, రొట్టె తిన్నా కూడా తృప్తిగా ఉంటుందని.. అసంతృప్తి అనేదే ఉండదని గట్టి నమ్మకం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , జాతీయ నాయకులు షేర్ అనంత రెడ్డి, శంకర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, శంకర్, బద్దం కృష్ణారెడ్డి , శ్రీనాథ్ , సమీ, శివ , ప్రశాంత్ రెడ్డి , సేవాదళ్ మండల నాయకులు ఈశ్వర్ , శంకర్ , మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ నగర్ స్మశాన వాటిక లో మౌలిక వసతులు కల్పించండి ప్రజావాణిలో వినతి పత్రం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**




శేరిలింగంపల్లి నియోజకవర్గం హాఫీజ్ పెట్ డివిజన్ అంబేద్కర్ నగర్ లోని స్మశాన వాటికలో మౌలిక వసతుల గురించి సోమవారం రోజు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది. మౌలిక వసతులైన ప్రహరీ గోడ,దహన సంస్కారణ వాటిక, స్నానపు గదులు, నీటి వసతులు, వీటి గురించి గతంలో ఎనిమిది సంవత్సరాల క్రితం ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధి కొరకు 2012 సంవత్సరం లో దాదాపు 20 లక్షల వ్యయంతో వివిధ పనులకు అప్పటి ఎమ్మెల్యే అయినా బిక్షపతి యాదవ్ శంకుస్థాపన చేశారు. కానీ ఇప్పటికి మాత్రం అభివృద్ధి పనులు మాత్రం మొదలు పెట్టలేదు. అలాగే స్మశాన వాటికకు సంబంధించి హద్దులు విస్తీర్ణం కొలత గురించి కూడా అర్జీలు పెట్టుకున్నాము కానీ ఇప్పటివరకు ఈ కొలతలు గురించి కూడా చెప్పలేదు దయచేసి ఇప్పటికైనా ఈ యొక్క పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయగలరని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కీ వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్, యాదగిరి, సీతారాం, నరేందర్, కేశవ్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయ ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐ పంగిడి లో పురాతన శివలింగం స్వయంభూ శ్రీ ఉమా అక్షయ రామలింగేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా మహ అన్న సమారాధన నిర్వహించటం జరిగింది.ఈ అన్న సమారాధన కు గ్రామంలోని పెద్దలు,మహిళలు,యువత, భక్తులు చుట్టుపక్క గ్రామస్తులు మొదలైన వారు 3వేలు మందికి పైగా స్వామి వారిని దర్శించుకొని సన్నిధిలో అన్నప్రసాదం స్వికరించటం జరిగింది.ఈ అన్నసమారాధన కు లోక కళ్యాణార్ధం భక్తులు సహయ సహకారాలు తో శ్రీ ఉమా అక్షయ రామలింగేశ్వర స్వామి వారి ఆలయ కమిటీ వారు ఘణంగా నిర్వహించటం జరిగింది.



# జగద్గిరిగుట్ట ఆలయ భూములను కాపాడండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ప్రజావాణిలో సీపీఐ నాయకుల వినతి.**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

సర్వే నెంబర్ 348/1 లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయనికి చెందిన భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని , కొంత మంది వ్యక్తులు ప్రభుత్వ భూములు తమకు కేటాయించారని చెప్పి ప్రజలను మోసం చేసుకుంటూ అమ్ముకుంటున్నారని కావున ఆలయ భూములను కాపాడి ప్రజల సౌకర్యార్థం ఉపయోగించాలని నేడు మండల రెవెన్యూ అధికారి అశోక్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదే విధంగా గతంలో హైడ్రా కూల్చిన పలు ప్రభుత్వ భూముల్లో మళ్ళీ నిర్మాణాలు మొదలైనాయని కావున అట్టి వారి పై కూడా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శి స్వామి, సీనియర్ నాయకులు ఏసురత్నం,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, సీపీఐ మండల నాయకులు సధనంద్, సాయిలు,కుమార్, రవి,మధు తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**1670 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నదాన సేవలు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1670 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీగణపతి, రాజన్న, భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా శివునికి ప్రీతికరమైన కార్తీక సోమవారం సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పంతో జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు శాశ్వత దాతలుగాలి డాక్టర్ జువ్వాడి వెంక టేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష సాయికృష్ణ ఉన్నారని ఒక్క పూటనైనా పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, సగ్గు రాహుల్ పాల్గొన్నారు.

# దేవరకొండలో కోతులతో ప్రాణభయం





**సిరాస్తి నీటి గృహ లైబ్రరీ పన్నులను నిలిపివేస్తామంటున్న పట్టణ ప్రజలు**

**ఎక్కడ చూసినా కోతులు ఎవరికి చెప్పుకోవాలంటున్న ప్రజలు**

**నిద్ర లేకుండా చేస్తున్న కోతులు**

**గతం ఎన్నడు చూడని కోతులు**

**కోతులతో పరేషాన్**

**ఇళ్లలోకి జోరీ భయబ్రాంతులకు గురిచేస్తున్న కోతులు**

**రోడ్డుపై నడవాలంటే భయంతో జనం గగ్గోలు గుంపులు**

**గుంపులుగా కోతులు ప్రాణ భయంతో ప్రజలు**

**మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదంటున్న ప్రజలు ప్రజల నుండి పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్న నిరసనలు**

**దేవరకొండలో నివసించలేకపోతున్నాం అంటున్న కాలనీవాసులు మహిళలు**

దేవరకొండ నీలగిరి వార్త

కోతులను తరలించాలని పట్టణప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నప్పటికీ స్పందించడం లేదన్న ఆరోపణలతో పట్టణ ప్రజలు స్థిరాస్తి ఇంటి నీటి లైబ్రరీ పన్నులను సైతం చెల్లించలేమంటూ ఘాటుగా ప్రతిఘటిస్తున్నారు. తమ పిల్లలను సైతం ఇంట్లో నుంచి బయటికి పంపించలేని పరిస్థితి దాపురించిందని, పొద్దస్తమానం తలుపులు వేసుకున్నప్పటికీ కోతుల దాడులు అరుపులను భరించలేకపోగా ఎవరికి చెప్పాలో ఎవరికి చెప్తే స్పందిస్తారో అర్థం కాక కాలనీ వాసులు పత్రిక ప్రతినిధులను ఆశ్ర యిస్తున్నారు. దేవరకొండ పట్టణ మున్సిపాలిటీ 40,000 జనాభా, 20 వేల ,ఓటర్లు 20 వార్డులు , మున్సిపాలిటీకి వచ్చే ఆదాయం రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వం నిధులు మున్సిపాలిటీ ప్రజల గృహ సముదాయాలు స్థిరాస్తి నీటి పన్ను దండిగా వసూలు చేస్తారు. ప్రజల అవసరాలను సమస్యలను పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు ప్రజల నుండి వస్తున్నాయి. పట్టణంలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు అందిస్తూ జటిలమైన కోతులు కుక్కల సమస్యలను పరిష్కరించడంలో నిధుల కొరతను ప్రధానంగా చూపిస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారన్న వాదనలేకపోలేదు.దేవరకొండ పట్టణంలో ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా కోతులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయని ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ఇంటి నుండి బయటకు రావడానికి భయపడుతున్నారు . ఇదంతా ఎక్కడో కాదు దేవరకొండ పట్టణంలో మరీ ముఖ్యంగా గాంధీనగర్ ప్రాంతంలో కోతుల సమస్య రోజురోజుకు అధికమవుతుంది. గత వారం రోజులుగా రాత్రి సమయంలో పెద్దపెద్ద శబ్దాలతో ఇండ్లపై చేరి కోతులు భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. గతంలో కోతులు సృష్టించిన వీరంగంలో మిద్దెపై నిద్రిస్తున్న యువకుడు ఒక్కసారిగా కోతులు చుట్టు ముట్టడంతో నిద్రలో ఉన్న యువకుడు భయానికి లోనై మిద్దపై నుండి కింద పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటన విధితమే ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి కోతులను తరలించాలని కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్ వివరణ కోతుల సమస్య తమ దృష్టికి వచ్చిందని గతంలోనే వందలాది కోతులను పట్టి తరలించామని సమస్యను పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# రోస్టర్ విధానం లో మాలలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుంది

**నవంబర్ 23న మాలల రణభేరి మహాసభ ను విజయవంతం చేయాలి**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఉద్యోగ నియామకాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రోస్టర్ విధానం ద్వారా మాలలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని, మాలలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంగరెక్కల సంజయ్ ఆధ్వర్యంలో మాలల రణభేరి మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాలలకు అన్యాయం చేసిందని, అన్నారు. రోస్టర్ పాయింట్లు సవరణ చేయాలని, దీని వల్ల వచ్చే ఐదు శాతం ఉద్యోగ అవకాశాలు కూడా మాలలకు దక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్ ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. మాలల కోసం ప్రత్యేకమైన మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత పత్రం విడుదల చేసి నిధులను ఖర్చు చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించేందుకే నవంబర్ 23న హైదరాబాదు సరూర్ నగర్ స్టేడియం లో మాలల రణభేరి మహాసభ నిర్వహిస్తున్నామని అన్నారు. లక్షమంది మాలలు తరలివచ్చి మహాసభ ను జయప్రద చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు బొల్లేదు వినయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుములపురి కృష్ణ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరళ, రాష్ట్ర మహిళా కార్యదర్శి సుమలత, నల్గొండ జిల్లా అధ్యక్షులు మధుబాబు, జిల్లా అధ్యక్షురాలు సావిత్రి, రవికాంత్, పిండిగ విజయ్, అనుములపురి శ్రీను, లలిత, విజయ్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన విప్

**వేములవాడ చేరుకున్న హైడ్రాలిక్ రిగ్ ( ఫైల్స్ మిషన్)**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు భీమేశ్వర సదన్ ఆవరణలో జరుగుతున్న శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రవచన కార్యక్రమానికి విప్ హాజరయ్యారు.అనంతరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న విస్తరణ అభివృద్ధి పనులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆలయ అధికారాలతో కలసి పరిశీలించారు.. ఆలయంలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన క్యూలైన్లు, బ్యారికేడ్లు, ఆలయ ప్రాంగణం,కల్యాణ కట్టలను పరిశీలించి కళ్యాణ కట్ట నిర్మాణం పై విప్ అధికారులకు పలు సూచనలు చేశారు..

**వేములవాడ చేరుకున్న హైడ్రాలిక్ రిగ్ ( ఫైల్స్ మిషన్)**

రాజన్న ఆలయ విస్తరణలో భాగంగా పనులు శరవేగంగా జరుగుతున్నాయి గత సంవత్సరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది ప్రస్తుతం 150 కోట్లతో ఆలయ విస్తరణ పనులు జరుగుతున్నాయి ఆలయ విస్తరణ మరియు అభివృద్ధి పనులలో భాగంగా గుడి చెరువు ఆవరణను పరిశీలించి, ఫైల్ ఫౌండేషన్ వేయడానికి అవసరమైన హైడ్రాలిక్ రిగ్ (ఫైలింగ్ రిగ్) చెన్నై నుండి వేములవాడకి వచ్చిన విషయం తెలుసుకుని, ప్రభుత్వ విప్ దానిని పరిశీలించి సంబంధిత అధికారులను త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.వారి వెంట ఆలయ ఈవో రమాదేవి,ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, ఏఈఓ బ్రహ్మనగర్ శ్రీనివాస్, అశోక్ మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ఆది శ్రీనివాస్

**వేములవాడ కాంగ్రెస్ నేతలు**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 8 వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగు తున్నాయని సోమవారం కాంగ్రెస్ నేతలు పని జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగారం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్ మాట్లాడుతూ సుమారు రూపాయలు 13 లక్షల నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు చేస్తున్నట్లు తెలిపారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో పనులు చేయడం జరుగుతుందని వారన్నారు. వేములవాడ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పనులకు తీసుకెళ్లడం జరుగుతుందని వారన్నారు వేములవాడను వెన్నెల వాడగా తీర్చిదిద్దడం జరుగుతుందని వేములవాడలో అన్ని వార్డులలో సిసి రోడ్లు డ్రైనేజీ పనులు నిధులు పెద్దలు ఆది శీనన్న వెచ్చించడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య నాయకులు తోట రాజు, వనపర్తి శంకర్, ఫిరోజ్ రాజు తదితరులు ఉన్నారు.



# గుంట శ్రీశైలం అధ్వర్యంలో నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకుల అధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మందమర్రి పట్టణ కేంద్రంలోని సింగరేణి మనోవికాస్ పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం యాదవ్, మంద తిరుమల్ రెడ్డి మాట్లాడుతు ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఎల్లప్పుడూ సామాజిక కార్యక్రమంలో ముందు ఉంటారని సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాలను గెలుచుకున్నారు అని అన్నారు. నవీన్ యాదవ్ గెలుపులో కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి అందించిన సహకారాన్నికి ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకారం రమేష్, బండి శంకర్, అంకం రాజ్ కుమార్, కత్తి రమేష్ పాల్గొన్నారు..

# రైతు సంక్షేమమే సొసైటీ లక్ష్యం

**పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్**

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ నవంబర్ 17

సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలు సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘం పరిధిలో 2,356 మంది సభ్యులు ఉన్నారని, వారికి స్వల్పకళిక, దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామన్నారు. సంఘం ద్వారా ఎరువులు, విత్తనాలు సకాలంలో అందిస్తున్నామన్నారు. దానితోపాటు అమ్మకాల ద్వారా రైతులకు లాభాలు అందించే దిశగా సంఘం నడుస్తుందన్నారు. సమస్యలను అధిగమించి విత్తనాలు, ఎరువులు రైతుల ఇబ్బందులు పడకుండా చేశామన్నారు. సహకార సంఘం ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా మార్కెటింగ్ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. దానికోసం 2000 రూపాయల వాటా దానం చెల్లించినట్లయితే సంఘానికి కేంద్ర ప్రభుత్వం నిధులు చెల్లించి రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది అన్నారు. అనంతరం రైతులకు ఎరువులు పొందడానికి గుర్తింపు కార్డులు అందజేశారు. దీని ద్వారా ఎరువులు పక్కదారి పట్టకుండా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ ,ఏ ఈ ఓ నితిన్ నాయక్, మాజీ చైర్మన్ జె రాములు గౌడ్ ,వైస్ చైర్మన్ వల్లపు దాసు పద్మ ,డైరెక్టర్లు శంకర్ రెడ్డి, మాధవరెడ్డి, సీఈవో రవీందర్రావు, సిబ్బంది యాదగిరి ,శేఖర్ ,నాగరాజు, గిరి, జీవన్ కుమార్ ,సురేంద్ర చారి, రైతులు పాల్గొన్నారు.




# దేవాలయాల్లో సోమవారం కార్తీక దీపాలు

దేవరకొండ నీలగిరి వార్త

కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో దేవాలయాలలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి జలాభిషేకాలు పాలాభిషేకలతో పూజలు నిర్వహించారు . పెద్ద ఎత్తున దేవరకొండలోని నందీశ్వర్ నగర్ లో గల శివాలయంలో సోమవారం సాయంకాలం మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ పురోహితులు భక్తులకు స్పర్శ దర్శనాన్ని ఏర్పాటు చేసి స్వామివారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



# రాక్ అండ్ రోల్ క్లాత్ షోరూంను ప్రారంభించిన మధుయాష్కీ గౌడ్

ఎల్బీనగర్ నీలగిరి వార్త( నవంబర్ 17):

వనస్థలిపురం కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన రాక్ అండ్ రోల్ క్లాత్ షోరూమ్ ను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై సోమవారం ఘనంగా ప్రారంభించారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, సరికొత్త డిజైన్లతో వస్త్రాలను అందించినప్పుడు వారి నుంచి మంచి ఆదరణ పొందగలరని నిర్వాహకులు కిరణ్ గౌడ్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ యాదవ్ ,హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు, బుడ్డా సత్యనారాయణ , మహిళా కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి , కర్మన్ఘాట్ హనుమాన్ దేవాలయ డైరెక్టర్ కంచర్ల కవిత , నాయకులు బొగ్గారపు వరుణ్ , అనసూయ , అంతటి శ్రీనివాస్ గౌడ్ , సాయి కిరణ్ గౌడ్, రేణు గౌడ్ , నరేష్ , తదితరులు పాల్గొన్నారు.




# హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను

**మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్మీ అధికారులు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను చెన్నైలోని ఆర్మీ రిక్రూటింగ్ డీడీజి , బ్రిగేడియర్ ఆర్. కె. అవస్థి, సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ డైరెక్టర్ కల్నల్ సునీల్ యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తో బ్రిగేడియర్ ఆర్. కె. అవస్థి, కల్నల్ సునీల్ యాదవ్ చర్చించారు.



## న్యూ లక్ష్మీపురంలో యూరియా కేంద్రం ప్రారంభం

**ముదిగొండ,నవంబర్ 17,నీలగిరి వార్త.**

న్యూ లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో, సొసైటీ చైర్మన్ యలగొండ స్వామి సహాయంతో యూరియా బస్తాల కేంద్రాన్ని ఏఓ సరిత, జిల్లాకాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్ కలిసి ప్రారంభించారు. అనంతరం రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ కేంద్రాన్ని తీసుకొచ్చేందుకు కృషి చేసిన మహ్మద్ అజ్గర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సొసైటీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ముదిగొండ మండలంలో 'చిన్నారి' అవగాహన కార్యక్రమం

**ముదిగొండ, నవంబర్ 17, నీలగిరి వార్త.**

ఖమ్మం మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'చిన్నారి' పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా సోమవారం పలు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. టీమ్ సభ్యులు డీహెచ్‌డబ్ల్యూ డీఎంసీఎస్ సబ్రీన్, ఎస్ఎఫ్ఎల్ కే. సతీష్, అంగన్వాడీ టీచర్లు కలిసి గోకినేపల్లి ఎంపీపీఎస్, ఎస్సీ గోకినేపల్లి జెడ్పిహెచ్ఎస్, గీతాంజలి స్కూల్, మేడేపల్లి ఎంపీపీఎస్, మేడేపల్లి జెడ్పిహెచ్ఎస్ మరియు వెంకటాపురం ఎంపీపీఎస్ పాఠశాలల్లో పిల్లలకు కీలక సమాచారం అందించారు. ఈ సందర్భంగా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, బాల్య వివాహాలు, బాల కార్మికులు, ఇంటర్నెట్ దుర్వినియోగం, చైల్డ్ సెక్సువల్ అబ్యూస్, డ్రగ్ అబ్యూస్ వంటి విషయాలపై విద్యార్థులను అవగాహన కల్పించారు. గుడ్ టచ్%–%బ్యాడ్ టచ్‌ను బొమ్మల ద్వారా పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్, ప్రధానోపాధ్యాయులు, టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ముదిగొండ ఖమ్మం రహదారి ప్రమాదకరం: సమస్యను అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన సిపిఎం

**ముదిగొండ, నవంబర్ 17 నీలగిరి వార్త:**



ముదిగొండ నుంచి ఖమ్మం వైపు వెళ్లే రహదారి ప్రస్తుతం తీవ్ర ప్రమాదకరంగా మారడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పూర్తిగా దెబ్బతినడం వలన ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం.**

ఎన్నిసార్లు అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లినా, కేవలం నిర్లక్ష్యం మాత్రమే కనిపిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు లేదా ప్రజలు ఆందోళన చేసినప్పుడల్లా, అధికారులు కేవలం తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాణ నష్టం జరిగే పరిస్థితి రాకముందే ఈ రహదారి స్థానంలో నూతన రహదారి నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు.

**ఆస్పత్రి నిర్మాణం జాప్యంపైనా ఫిర్యాదు.**

ఈ నేపథ్యంలో, సీపీఎం నాయకులు సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసి రహదారి సమస్యపై వినతి పత్రం సమర్పించారు. అదే సమయంలో, ముదిగొండలో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి భవనం నిర్మాణం కూడా జాప్యం అవుతోందని, దీనికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ప్రధాన కారణమని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను వెంటనే గుర్తించి, రహదారి సమస్యకు, ఆస్పత్రి నిర్మాణానికి శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఎం నేతలు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్‌ను కోరారు.

## గాంధీ భవన్ లో నిర్వహించిన నిరసన సభలో పాల్గొన్న

### రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ..

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా బిజెపి మరియు ఈ.సీ కి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి అధ్వర్యంలో నేడు గాంధీ భవన్ లో నిర్వహించిన నిరసన సభలో జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, రాష్ట్ర ఇంచార్జీ ఖలీద్ బాయ్ పాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పోలీసులు అరెస్టు చేసి నాంపల్లి పోలీసు స్టేషన్ కు తరలించారు..ఈ కార్యక్రమంలో బోయిన వేణు,దేవరకొండ రాజీవ్ గాంధీ పాల్గొన్నారు..



## ముదిగొండ వైన్‌షాపులను గ్రామ చివరకు మార్చాలని జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ డిమాండ్

**ముదిగొండ,నవంబర్ 17,నీలగిరి వార్త.**

ముదిగొండ గ్రామస్తులు, విద్యార్థులు చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుని జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. గత రెండుమూడేళ్లుగా ముదిగొండ గ్రామ నడిబొడ్డున మూడు వైన్‌షాపులు ఉండటం వల్ల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ వైన్‌షాపులు పాఠశాల, కళాశాల, గ్రామ పంచాయతి, ప్రభుత్వ ఆస్పత్రి, వెటర్నరీ ఆస్పత్రి, సొసైటీ కార్యాలయం, వెలుగు కార్యాలయం, మసీదు, పాల కేంద్రం వంటి ముఖ్యమైన ప్రదేశాలకు చాలా దగ్గరగా ఉండటంతో మహిళలు, విద్యార్థులు భయంతో వెళ్లిపోవాల్సి వస్తోంది. సాయంత్రం సమయంలో ఈ దుకాణాల వద్ద ఎక్కువగా రద్దీ ఉండటంతో చిన్నచిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముదిగొండ గ్రామంలోని వైన్‌షాపులను గ్రామ చివరకు మార్చాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా మధు వైన్స్, శ్రీ వెంకటేశ్వర వైన్స్, శ్రీనివాస శబరి వైన్స్ యజమానులకు కూడా దుకాణాలు మార్చాలని కమిటీ తరపున లేఖలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ హ్యూమన్ రైట్స్ కమిటీ ముదిగొండ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్, ఐఎన్‌టియూసీ మండల అధ్యక్షులు ఉసికెల రమేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు ఉండేటి శ్రీనివాసరావు, ముదిగొండ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కె. గురవయ్య, లెక్చరర్ మారకాల సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మై జీడబ్ల్యూఎంసి ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా అవగాహన కల్పించండి

### బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్. వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మై జీడబ్ల్యూఎంసి ఆప్ ద్వారా ఫిర్యాదులు చేసేలా నగర ప్రజల్లో అవగాహన కల్పించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నగర పరిధిలోని 18, 19వ డివిజన్ లలో ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లుగా ఫిర్యాదులు వచ్చాయని టౌన్ ప్లానింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అందుబాటు లో ఉన్న ఖాళీ స్థలం చుట్టు కంచె (ఫెన్సింగ్) వేయాలని ఒకవేళ ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే అట్టి మండల పరిధి లో గల తహసీల్దార్ కు ఫిర్యాదు చేయాలని సూచించాలని ,మై జీ డబ్ల్యూ ఎం సి ఆప్ గురించి ప్రజల్లో చైతన్యం కలిగించాలని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే గ్రీవెన్స్ కు వచ్చి ఫిర్యాదు చేయకుండా ఉండాలంటే ఈ అప్ లో ఫిర్యాదు చేసేలా నగర వాసులకు అవగాహన కలిగించేలా అధికారులు వార్డు ఆఫీసర్లు సిబ్బంది కృషి చేయాలని వివిధ అభివృద్ధి పనులకు చెందిన డాక్యుమెంట్స్ ఏం బి లు తదితరాల పత్రాల కదలిక తో పాటు బిల్లుల చెల్లింపు లు సంబంధిత ఫైల్స్ అకౌంట్స్ వరకు చేరే ప్రక్రియ జీ ఐ ఎస్ ద్వారా నమోదు జరగాలని దీని వల్ల భవిష్యత్తులో ఫైల్ కదలిక లు సులభం గా చూడవచ్చని ఇందుకోసం అధికారులకు సాంకేతిక శిక్షణ అందించేలా చూడాలని అసెస్మెంట్ ల సమాచారం తప్పుగా నమోదు ఐన తరుణం లో అట్టి గృహాలకు 25 సార్లు పెనాల్టీ విధించిన నేపథ్యం లో వాటిని తొలగించడానికి మిషన్ మోడ్ లో చేపట్టి డివిజన్ ల వారిగా ఆర్ ఐ లకు జాబితాలు అందజేసి వారి పరిధి లో 25 సార్లు పెనాల్టీ పడిన నిర్మాణాలకు తొలగింపు చేసి వారు ఇప్పటి వరకు బకాయి పడి ఉన్న ఆస్తి నల్ల పన్ను ల




మొత్తాన్ని చెల్లించేలా చూడాలని కమిషనర్ అన్నారు. ఇటీవల వరదల వల్ల సంభవించిన నష్టానికి చెందిన రిపోర్ట్ ను అధికారులు అందజేయాలని,మేయర్ సూచించినట్లు అత్యవసరం గా నిర్మించాల్సిన డ్రైన్ లు వాటికి అనుసంధానం గా ఉన్న నాలా లకు చెందిన నిర్మాణాలకు చెందిన ప్రతిపాదనలు ఇంజనీరింగ్ అధికారులు అందజేయాలన్నారు. నగరం లో కమ్యూనిటీ హాల్ లకు సంబంధించిన ఆస్తి బల్దియా ది అని, కొన్ని ప్రాంతాల్లో నిర్వహణ సక్రమం గా ఉందని కొన్ని చోట్ల లోప భూఇష్టంగా ఉందని ఇది సరికాదని నిరుపేదలు శుభకార్యాలు నిర్వహించుకునే విధం గా ధరలు అందుబాటు లో ఉండాలని పెద్ద కమ్యూనిటీ హాల్ లు డిప్యూటీ కమిషనర్ అడ్మిన్ అధీనం లో ఉంటూ పారదర్శకం గా నిర్వహించేలా చూడాలని కమ్యూనిటీ హాల్ ను ఆన్ లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవడానికి వీలుగా ఏర్పాటు చేయాలని గ్రీవెన్స్ ఫిర్యాదుకు సంబంధించిన శాని టేషన్ వీధి దీపాలు టౌన్ ప్లానింగ్ విభాగాలకు చెందిన ప్రతి వారం అందజేసిన ఫిర్యాదుల పురోగతిని కాల్ సెంటర్ సిబ్బంది ఫిర్యాదు దారులకు ఫోన్ చేసి సమస్యల పురోగతిని అడిగి తెలుసుకొని అట్టి స్టేటస్ ను రికార్డులో నమోదు చేయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఎస్ ఈ సత్యనారాయణ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం సి హెచ్ ఓ రమేష్ ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి పన్నుల అధికారి రామకృష్ణ ఏం హెచ్ ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా మహా రుద్ర యాగం





### వేద ఘోషతో మార్మోగిన ఆలయ ప్రాంగణం. రుద్రుడి ఆశీస్సులకై శాస్త్రోక్తంగా 'అగ్ని స్థాపన' క్రతువు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వేద మంత్రాల నడుమ పవిత్ర అగ్ని జననం యాగశాల ప్రాంగణం వేద ఘోషతో మార్మోగింది కార్తీక మాస మహా రుద్ర యాగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం నందు నిర్వహించిన కార్తీక మాస మహా రుద్ర యాగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఉదయం విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, యాగశాల ప్రవేశం, రుత్విక్ వరణం, గోపూజ కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు వేద పండితులు రుద్ర నమకం, చమకాలను పఠిస్తూ మహా రుద్ర హోమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. లోక కల్యాణం, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కాంక్షిస్తూ స్థానిక ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో తలపెట్టిన శ్రీ మహా రుద్ర యాగం సోమవారం రోజున 51 మంది వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అంగ రంగ వైభవంగా ప్రారంభమైంది. 159 హోమ గుండాలు,644 లు జంటలు ఈ హోమంలో పాల్గొనటం విశేషం.'ఓం నమః శివాయ' అనే పంచాక్షరీ మంత్రం, వేద మంత్రాల ఘోషతో ఆలయ పరిసరాలు మార్మోగాయి యాగంలో పాల్గొన్న భక్తులు, ప్రతికూల శక్తుల నుండి రక్షణ, కుటుంబంలో సంతోషం లభిస్తాయని విశ్వసిస్తూ శివుని అనుగ్రహం కోసం మొక్కులు చెల్లించుకున్నారు. యాగంలో పాలుపంచుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన వందలాది మంది భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా భోజన సదుపాయం కల్పించే ఉద్దేశంతో ఇనుగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమంను ప్రారంభించారు యాగ స్థలంలో ఎలాంటి ఆవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండడంతో పాటు,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు విశిష్ట సేవలను అందించారు. వీరితోపాటు అగ్నిమాపక సిబ్బంది, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో సేవలందించి యాగకురతో దిగ్విజయంగా ముగియడంలో భాగస్వాములయ్యారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారి దర్శించుకున్న





### శ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాధీశ్వరులు. పరమహంస పరివాజకులు జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మదభినవోద్దండ విద్యా శంకర భారతి స్వామి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఈ రోజు ఉదయం శ్రీ జగద్గురు శంకరాచార్య పుష్పగిరి మహాసంస్థాన పీఠాధీశ్వరులు, పరమహంస పరివ్రాజకులు జగద్గురు శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారు సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ స్నపన మండపంలో శ్రీశ్రీశ్రీ మదభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామి వారు భక్తులను ఉద్దేశ్శించి తమ అనుగ్రహ భాషణం తెలిపారు. పవిత్ర కార్తీక మాసం సోమవారి రోజున శ్రీ భద్రకాళీ సమేత భద్రేశ్వర స్వామి వారలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం, అభిషేకములు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భద్రకాళి శేషు, అర్ధకులు, వేదపండితులు, సిబ్బంది. అనేక మంది భక్తులు పాల్గొన్నారు. సాయంకాలం కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా అనేక మంది మహిళలు దీపోత్సవం నిర్వహించారు. దేవాలయమును సందర్శించిన నారీమణులకు వాయి నములు అందజేశారు మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినదనీ నిర్వాహకులు తెలిపారు.

# ఐనవోలు జాతర పై సమీక్ష సమావేశం నిర్వహించిన

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర – 2026 కు భక్తులు లక్షలాదిగా తరలి వచ్చే ఐనవోలు శ్రీ మల్లిఖార్జున స్వామి వారి జాతరకు సంబందించి నేడు హన్మకొండ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు పలు శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు టెస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ భక్తులు లక్షలాదిగా తరలి వచ్చే ఐనవోలు మల్లిఖార్జున స్వామి వారి జాతరను జిల్లా ఉన్నతాధికారులు, ఎండోమెంట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమష్టిగా పని చేసి జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సంతృప్తి కలిగేలా శాశ్వత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా మంచి నీరు వసతి, మరుగు దొడ్లు, పారిశ్యుద్య, క్యూ లైన్ల క్రమబద్దీకరించి అందులో వేచి ఉన్న భక్తులకు మంచి నీటి వసతి, మహిళా భక్తుల సౌకర్యార్థం జల్లు స్నానాలు, దుస్తులు మార్చుకొనే రూంలు, ఆరోగ్య శిభిరాలు ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. పోలీస్, విద్యుత్, హెల్త్, రెవెన్యూ, మండల పరిషత్, మున్సిపాలిటీ, మిషన్ భగీరథ, ఆర్.అండ్.బి, పిఆర్, ఆర్టీసీ, ఎక్సైజ్, ఫైర్, ఐబీ తదితర శాఖల అధికారులు ఎండోమెంట్ అధికారులతో సమన్వయం చేసుకొని జాతరను విజయవంతం చేసే దిశగా ప్రణాళికా తయారు చేసుకొని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే సంక్రాంతి రోజు జరిగే పెద్ద రథం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు, అవరోధాలు తలెత్తకుండా కంట్రోల్ చేయాలని. మహా శివరాత్రి రోజు పెద్ద పట్నం వేసినప్పుడు తొక్కిసలాటలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని. జాతరలో విక్రయించే పూజా సామగ్రి, కొబ్బరి కాయల ధరలు సాధారణ స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా జాతరకు ఎక్కువ అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నది కాబట్టి దానికి తగినట్టుగా జాతర వరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సమావేశంలో ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆలయ ఈవో సుధాకర్, ధర్మకర్తలు పలు శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రోజు తడి చెత్త ప్లాంట్ కు చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయండి

## నగర మేయర్ గుండు సుధారాణి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రతి రోజు తడి చెత్త బయో కంపోస్ట్ ప్లాంట్ కు చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. సోమవారం హన్మకొండ బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న వర్మీ.కంపోస్ట్ యూనిట్ లో బయో కంపోస్ట్ ప్రక్రియ లో భాగం గా ఏర్పాటు చేసిన ట్రయల్ రన్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరానికి సంబంధించి సానిటేషన్ విధానంలో సుస్థిరమైన మార్పును తీసుకురావడానికి ఐదు బయో కంపోస్టు యూనిట్ల ఏర్పాటు చేస్తున్నామని ప్లాంట్ ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో నిర్వహణ తీరు తెలుసుకోవడానికి ట్రయల్ రన్ లు చేపట్టడం జరుగుతుందని, బాల సముద్రం లో 2 టి పి డి టన్స్ పర్ డే సామర్ధ్యం తో కంపోస్ట్ ఏర్పాటు అయ్యేలా ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భం గా మేయర్ తెలిపారు. మహా నగరంలోని హెూటల్స్, మర్కెట్స్, హాస్టల్ ల నుండి తడి చెత్త సేకరించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ మహేందర్, ఏఈ సంతోష్ సానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, వావ్ ప్రతినిధి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# శీతల కాలం తెల్లవారు జామున పొగ మంచు ఎక్కువగా ఉండే అవకాశం

## వాహనదారులు అవసరమైతేనే ప్రయాణాలు చేయండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగటంతో వీలైనంత వాహనదారులు రాత్రి, తెల్లవారుజామున ప్రయాణాలు చేయద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారువాతావరణంలో పొగమంచు తీవ్రత పెరగడం కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రజలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటన చేస్తూ. రాత్రి, తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కారణంగా రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు, పాదాచారులను గుర్తించడం, వీక్షించే సామర్థ్యం తక్కువుగా వుంటుంది. ఈ సమయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అత్యవసరమైతే తప్ప ఈ సమయాల్లో ప్రయాణాలను మానుకోగలరని వరంగల్ సీపీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే పొగమంచు ఎక్కువగా ఉండే సమయంలో వాహనాలు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సీపీ సూచిస్తూ. వాహనాలను వేగంగా నడపొద్దని, వాహనదారులు శ్రద్ధతో, నిదానంగా ప్రయాణించాలి. తక్కువ వీక్షించే సామర్థ్యం కారణంగా ఇతర వాహనాలు, పాదచారులు, మలుపులు, రోడ్డు విభాగాలు సరిగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, హెడ్ లైట్లను లో బీమ్‌లో ఉంచి, ఫాగ్ లైట్లను వాడాలని సూచించారు. అత్యవసర సమయాల్లో ప్రయాణం తప్పనిసరి అయితే వాహనాల స్థితిని ముందుగానే తనిఖీ చేసుకోవంతో పాటు ముఖ్యంగా బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, ఆకస్మికంగా ఓవర్‌టేక్ చేయడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడవద్దని. పోలీసుల సూచనలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనదారులు వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవడమే వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రధాన లక్ష్యమని సీపీ వెల్లడించారు.




# పద్మశాలి కార్తీక మాస వనభోజనల కార్యక్రమంలో

## పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకటరమణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక మాస వనభోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ , వరంగల్ జిల్లా మేయర్ గుండు సుధారాణి వారితోపాటు పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకట రమణ ని పలువురు పద్మశాలి సోదరులను, బంధువులను దేవాదాయ అటవీ శాఖ మంత్రివ కొండా సురేఖ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు , సీనియర్ జర్నలిస్ట్ వేముల సదానందం , కుసుమ సతీష్, ఆడెపు రవీందర్ , గోరంటుల రాజు ,వడ్నాల నరేందర్ , శమంతుల శ్రీనివాస్ , ఈగ మల్లేశం , వంగరి సూర్యనారాయణ ,శ్రీ డి.ఎస్ మూర్తి , శ్రీ చిప్ప వెంకటేశ్వర్లు , శ్రీ గుండు కామేశ్వర్ , భైరి శ్యామ్ సుందర్ , శ్రీ నందల చందర్ బాబు , శ్రీ బాసాని శ్రీనివాస్ , తల్లా సమ్మయ్య , శ్రీ తుమ్మ రమేష్ , శ్రీ భైరి మురళి కృష్ణ , కుచన క్రాంతి కుమార్ , బత్తుల కుమార స్వామి , ఆడెపు వెంకటేష్ , మహాదేవ్ , రాజేందర్ , నిరంజన్ , క్యాతం సంగీత్ పద్మశాలి బంధువులు పాల్గొన్నారు.



# శ్రీ గోవిందరాజ స్వామి గుట్ట దేవస్థానంలో

## కార్తీక మాస చివరి సోమవారం అనంత కోటి దీపోత్సవం జ్వాలాతోరణ కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

చరిత్రకు నిలయమైన మన వరంగల్ నగర నడిమధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమీతుడైన శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం గుట్ట యందు కార్తీక మాస చివరి సోమవారం పురస్కరించుకొని అనంత కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని వికాస తరంగిణి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బచ్చు. రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎంతో వైభవపీతంగా నిర్వహించబడినది శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి లక్ష్మణస్వామి తాడూరి గోపి స్వామి వారియోగుల ప్రసాద్ స్వామి వరయోగుల అరుణ్ స్వాముల తో పాటు ముఖ్యఅతిథిగా రాష్ట్రీయ హిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మండల భూపాల్ అదేవి ధంగా ఆలయ చైర్మన్ మరిపెల్లి సంజీవ రావు డైరెక్టర్ గూడా శారద. దౌడు నాగరాజులతోపాటు ఈ అనంత కోటి దీపోత్సవ దాత టీ గారపు. శ్రీనివాస తో పాటు వికాస తరంగి ణి నర్సంపేట అధ్యక్షులు దాస్యం రంగనాథ్ స్వామివారు ఆలయ దేవాదాయ శాఖ నిర్వాహణాధికారి పి కిషన్ రావు సిబ్బంది క్లర్క్ శ్రీనివాస్ మరియు చెన్నూరి నటరాజ్. కొత్తకొండ రాము. శతగోపం అనిల్. ఎర్రం మనోహర్రావు. లతోపాటు పెద్ద ఎత్తున మహిళా భక్తమణులు వారి స్వహస్తాలతో అనంత కోటి దీపాలను వెలిగించడం జరిగినది .శ్రీ గోవిందరాజస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు ఉమ్మడి వరంగల్ జిల్లా వికాస తరంగిణి వారికి సన్మానం చేసి భక్తులందరికీ మంగళా శాసనములు గావించడం జరిగినది.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధికి మహార్ధశ

## గ్రామాల అభివృద్ధికి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఐనవోలు మండల పరిధిలోని ఐనవోలు, ఒంటిమామిడిపల్లి, పున్నేల్ గ్రామాల్లో సిఆర్ఆర్ ఎస్సీ సబ్ ప్లాన్ పంచాయతీరాజ్ నిధుల ద్వారా సుమారు రూ. 7.5 కోట్ల వ్యయంతో బీటీ రోడ్లు అంతర్గత సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులకు ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కే.ఆర్. నాగరాజు , టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రతీ గ్రామీణ ప్రాంత అభివృద్ధే నిజమైన ప్రజా సేవ. రహదారులు, డ్రైనేజీలు వంటి ప్రాథమిక వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింత ఎత్తుకు చేరతాయి. ఐనవోలు మండలంలోని ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం మా ప్రభుత్వ ప్రాధాన్యత. ప్రజలు నమ్మి ఇచ్చిన ప్రతి రూపాయిని పారదర్శకంగా, సమయానికి, నాణ్యంగా అభివృద్ధి పనులపై ఖర్చు చేయడానికి నేను కట్టుబడి ఉన్నాను. ఈ పనులు పూర్తయ్యాక గ్రామాల రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కలుగుతుంది" అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల నిజమైన అభివృద్ధి మహార్ధశను చేరుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని,ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకున్నారని,ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, సీఎంఆర్ఎఫ్ ,కళ్యాణ లక్ష్మి, తదితర సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామనితెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర సమీపిస్తున్న సందర్భంగా నేడు పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి జాతరకు కావలసిన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు.

వర్ధన్నపేట నియోజకవర్గానికి 100 పడకల ఆస్పత్రి కోసం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు లో స్థల సేకరణ జరుగుతుంది దీనితో వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, హన్మకొండ %జీదీవీ% ఛైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, కుస చిరంజీవి, రాయపురం సాంబయ్య, కట్కూరి స్వామి, బోలేపల్లి మధు, చందర్ రెడ్డి, యాకుబ్ పాషా గ్రామ పార్టీల అధ్యక్షులు బరిగేల భాస్కర్, గిరిక రాజిరెడ్డి, ఇల్లెందుల సారయ్య, తో పాటు మహిళా అధ్యక్షురాలు ఇల్లెందుల ఎలీషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు గ్యాదరి భాస్కర్ సీనియర్ నాయకులు మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా సమైక్య సంఘాలు జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేయాలి

## నగర మేయర్ గుండు సుధారాణి.

## మెప్మా, హార్టికల్చర్ అధికారులతో సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగర పరిధి లో గల మహిళా సమైక్య సంఘాలు జనరల్ బాడీ సమావేశాలు ఏర్పాటు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో అమృత్ మిత్ర పథకం లో భాగంగా మెప్మా, హార్టికల్చర్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అమృత్ మిత్ర పథకం లో భాగంగా మెప్మా తో పాటు హార్టికల్చర్ వారు సమన్వయం చేసుకుంటూ మూడు పార్కులలో విధులు నిర్వహించడానికి స్వయం సహాయక గ్రూపు ఎస్ హెచ్ జీ లను గుర్తించాలని ఇందుకోసం అనుమతులు రావడం జరిగిందని, పార్కులు మీడియన్లు నర్సరీలలో పనుల నిర్వహణ కోసం మూడు ప్రాజెక్టులు రావడం జరిగిందని ఇందుకు చెందిన ఎంపికలు చేపట్టాలని అన్ని మహిళా సమాఖ్యల జనరల్ బాడీ జీ బి ల మీటింగ్ లు ఏర్పాటు చేయాలని నియోజక వర్గానికి ఒకటి చొప్పున నాలుగు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలతో పాటు మొత్తం గా 16 కేంద్రాల ఏర్పాటు కు సంబంధించి టెండర్ కు వెళ్లాలని మేయర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సి హెచ్ ఓ రమేష్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య హెచ్ ఓ లక్ష్మారెడ్డి టి ఎం సి లు రమేష్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# న్యూ లక్ష్మీపురంలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

**ముదిగొండ,నవంబర్ 17,నీలగిరి వార్త.**

న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కమిటీ సభ్యులు పరిశీలించారు. జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మహ్మద్ అజ్గర్, పోతురాజు పురుషోత్తం, పల్లెపొంగు రమేష్ తదితరులు వెళ్లి లబ్ధిదారుల సమస్యలను తెలుసుకున్నారు. ఇళ్ల పనుల్లో ఉన్న లోపాలను అధికారులు వెంటనే సరిచేయాలని వారు కోరారు. లబ్ధిదారులు కూడా తమ అభ్యర్థనలు కమిటీ సభ్యులకు తెలియజేశారు. గ్రామ ప్రజలు ఈ సందర్శనను స్వాగతించారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# నిబద్ధతతో గ్రీవెన్స్ ఫిర్యాదు సమస్యలను పరిష్కరించండి

బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.

ప్రజల నుండి ఫిర్యాదులకు చెందిన వినతుల స్వీకరణ.

వివిధ విభాగాలకు చెందిన 86 ఫిర్యాదుల స్వీకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నిబద్ధతతో గ్రీవెన్స్ ఫిర్యాదు సమస్యలను పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులకు చెందిన వినతులను స్వీకరించి పరిష్కారార్థ నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఎస్ ఈ సత్యనారాయణ,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్ డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, ఎం హెచ్ ఓ డా.రాజేష్ పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

ప్రజావాణి కార్యక్రమానికి 139 వినతులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశపు హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు వినతులను అందజేశారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, మున్సిపల్, తదితర సమస్యలపై ప్రజలు 139 వినతులను కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరగా అక్కడే ఉన్న సంబంధిత శాఖల అధికారులను వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పలు మండలాలకు సంబంధించిన వినతులపై పరిష్కార చర్యల నిమిత్తం తహసిల్దార్లను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.



# 40వ డివిజన్ లోని కాళీ ప్లాట్ల యజమానులు

చెత్త చెట్లను నీళ్లను తొలగించాలనీ.

డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

డివిజన్లో ఖాళీ స్థలాలలో నీరు నిలిచి ఉన్నట్లయితే వెంటనే ఇంటి యజమానులు మట్టిని నింపుకోవాలని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరినారు సోమవారం రోజున డివిజన్లోని ఖాళీ స్థలంలో నీరు నిలిచి ఉన్న వాటిని గుర్తించి వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో దోమల నివారణకు మురుగు నీటిలో ఆయిల్ బాల్స్ ను వేసినారు కార్పొరేటర్ మరుపల్ల రవి మాట్లాడుతూ ఇటీవల వర్షం బాగా కురవడం వల్ల లోతుగా ఉన్న ప్రదేశాలన్నీ నీటితో నిండినాయని నీరు నిల్వ ఉన్నచోట్ల దోమలు పుట్టుక వచ్చి ప్రజలకు హాని చేయడం వల్ల అంటూ వ్యాధులు జ్వరములు టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ ఇతర వ్యాధులు ప్రబలి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆయన అన్నారు ప్రతి ఇంటి వద్ద తమ ఇండ్లతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు చెత్తాచెదారాన్ని మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బందికి అందించాలన్నారు ఉప్పరోని కుంట ముకుంద కాలనీలలో ఆయిల్ బాల్స్ ను కార్పొరేటర్ వేసినారు మలేరియా హెల్త్ అసిస్టెంట్ శివకుమార్ స్థానికులు సుశీల చంద్రమౌళి వీరన్న సిబ్బంది ప్రదీప్ రాజు కిరణ్ లు ఉన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్17:**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఖమ్మం అర్బన్ మండలం పుట్టకోట గ్రామానికి చెందిన భవాని, మరియమ్మ, మమత, రామకళ, శైలజ, మల్లీశ్వరి, లక్ష్మి తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓ, పీడీ హౌసింగ్ అధికారులకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మంలోని అబ్దుల్ కలాం ఆజాద్ స్వయం సహాయక సంఘం తరపున నిర్వహిస్తున్న షాప్ రెంట్ తగ్గించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మెడికల్ సూపరింటెండెంట్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు ముదిగొండ మండలంలో వల్లభి గ్రామ యువత గ్రామంలోని గ్రంథాలయం పరిశీలించి మూసి ఉంచిన బి.డి.సి. సెంటర్ ను ప్రారంభించి యువత పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విధంగా అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సెక్రటరీ గ్రంధాలయ సంస్థకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ కార్పొరేటర్ షేక్ జాన్ బీ రోటరీ నగర్ లో ఇండ్ల మధ్యలో ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ ను తొలగించుటకు దరఖాస్తు సమర్పించగా ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తిత్వ వికాసంతోనే లక్ష్యాన్ని సాధింవచ్చు

గ్రంధాలయ వారోత్సావాల్లో సూపరిండెంట్ డాక్టర్ రత్నాకర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 17:**

ఆరోగ్యం, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం మనిషి ని ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేస్తుందని ప్రభుత్వ తల్లి పిల్లల ఆసుపత్రి సుపరెండెంట్ డాక్టర్ బాబు రత్నాకర్ అన్నారు.58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ప్రధాన గ్రంథాలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. నేటి విద్యార్థులు వత్తిడితో కూడిన విద్యను కాకుండా ప్రశాంత వాతావరణంలో చదుకోవాలని కోరారు. మంచి ఆహారం ద్వారా మంచి ఆరోగ్యం, దానిద్వారా మంచి విద్య, వ్యక్తిత్వ వికాశం అలవాడుతుందాన్నారు. అలాగే గ్రంథాలాయాల్లో విద్యార్థుల సౌకర్యం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంప్యూటర్ యుగంలో ఉన్నప్పటికీ ప్రతీ పోటీ పరీక్ష రాతపరీక్ష మీదనే ఆధారపడిఉంటుందని గ్రంథాలాయాల్లో చదుకున్న వారు ఎందరో ఉన్నత స్థాయిలో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ఎదగాలని అకాంక్షించారు. భారతరత్న డాక్టర్ బి అర్ అంబేద్కర్ కూడా విద్య ద్వారానే ఎవ్వరు అధిరోహించలేని స్థాయికి అధిరోహించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని తెలియజేసారు. వారోత్సవాల నిర్వహించిన వారిని అభినండించారు. టి ఎన్ జి ఓస్ రాష్ట్ర కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, మాట్లాడుతూ మానసిక ప్రశాంతత, యోగ ద్వారా సాధించ వచ్చని అలాగే మన ముందు ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ రత్నాకర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కేంద్ర గ్రంధాలయం కార్యదర్శి కరుణశ్రీ, టి ఎన్ జి ఓస్ మహిళా ఉపాధ్యక్షురాలు లలిత కుమారి, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసిన మల్లి బాబు యాదవ్ సింహాద్రి యాదవ్

**ఖమ్మం, నీలగిరి వార్త నవంబర్ 17:**

ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ విజయంతో గెలిచిన నవీన్ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ లు కేక్ కట్ చేశారు. యాదవులు ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ సంబరాల జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా యాదవ బిడ్డ నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించడం జరిగిన రోజు నుండి రాష్ట్రంలోని యాదవులంతా నవీన్ యాదవ్ గెలుపుని కోరుకున్నారని, దానికి తగ్గట్లుగా జూబ్లీ హిల్స్ లో రాజకీయాలు వర్గాల కతీతంగా ప్రచారం కూడా నిర్వహించడం జరిగిందని, ఉప ఎన్నికల ఫలితాలు వెలువడగానే రాష్ట్రమంతటా సంబరాలు జరుపుకోవడం జరిగిందని, జూబ్లీహిల్స్ ఓటర్లకు కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగిందని తెలిపారు. తెలం గాణలో యాదవుల సమస్యల ను శాసనసభలో ప్రస్తావించడానికి గాను తప్పకుండా రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రివర్గంలో అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మరెన్నో పుట్టినరోజులు నవీన్ యాదవ్ జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ మహిళా ప్రధాన కార్యదర్శి కనక బండి విజయలక్ష్మి, జోనబోయిన పాపయ్య తోడేటి లింగరాజు, సత్తి వెంకన్న వాకదాని కోటేశ్వరరావు పొదిల భూపతి యాదవ్, బట్ట కోటేశ్వరరావు దొంత బోయిన రాంబాబు దొంత బోయిన ఉపేందర్, కన్నెబోయిన రవి యాదవ్ వడకళ్ల ప్రవీణ్, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, నాగరాజు బత్తుల వీరబాబు, కోడి కిరణ్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున మరియు తదితర యాదవులు పాల్గొన్నారు



# ఏ ఐ సాంకేతికత ద్వారా శానిటేషన్ నియంత్రణ కు చర్యలు

నగర మేయర్ గుండు సుధారాణి.

కమిషనర్ తో కలిసి

ఐసిసిసి కేంద్రం లో క్షేత్ర స్థాయి లో పరిశీలన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత ద్వారా శానిటేషన్ నియంత్రణ కు చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు సోమవారం కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రం లో క్షేత్ర స్థాయి లో సందర్శించి అక్కడే అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఐసిసిసి కేంద్రంలో శానిటేషన్ తో పాటు ప్రాపర్టీ టాక్స్ అసెస్మెంట్ ల పైన సమావేశం నిర్వహించారు. ఈ క్రమం లో ఐసిసిసి ప్రతినిధులు కేంద్రం ద్వారా చేపట్టనున్న కార్యక్రమాలను వివరిస్తూ శానిటేషన్ సమగ్ర నిర్వహణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎనేబుల్ చేయాలని వార్డులో స్వచ్ఛ ఆటోలన్నింటికీ రూట్ ఆప్టిమైజేషన్ చేయడం జరిగిందని స్వచ్ఛ ఆటో కు ఏఐ సాంకేతికత ను ఉపయోగించి కలపడం వల్ల ఒక ఆటో నుండి మరో ఆటో లోకి చెత్త సేకరణ కు సంబంధించిన గృహాల సమాచారం చేరుతుందని అవసరం మేరకు ఆ ఆటో రెండు ప్రాంతాల నుండి చెత్తను సేకరించే అవకాశం ఉంటుందని ఈ విధానం వల్ల నగరం లోని 2 లక్షల 50 వేల గృహాల నుండి పక్కా గా చెత్తను సేకరించే అవకాశం కలుగుతుందని,స్వచ్ఛ ఆటో ల కోసం ప్రత్యేకం గా అప్ రూపొందించడం జరుగుతుందని తద్వార ఆటో సంబంధించిన సమగ్ర సమాచారం అందులో నమోదు అవుతుందని ఆటో సర్వీసింగ్ అంశాలు మరమ్మత్తుల సమాచారం తో పాటు ఎంత విస్తీర్ణం లో ఆటో తిరిగింది ఎన్ని కిలో మీటర్ లు వెళ్ళింది తదితర వివరాలు తెలుసుకోవచ్చునని డంప్ యార్డ్ లో ఉన్న వెవింగ్ మిషన్ తుకం వేసే యంత్రం కొలిచే విలువలు ఐ సి సి సి కేంద్రంలో పరిశీలించే వెసులుబాటు ఉండేలా అనుసంధానం చేసి రిపోర్ట్ తీసుకునే విధం గా ఉండాలని మేయర్ అన్నారు. అనంతరం ఆస్తి నల్లా పన్ను వసూళ్ల పురోగతి అసెస్మెంట్ లకు నమోదు చేయబడ్డ పన్నుల సంబంధిత సమాచారాన్ని ఏఐ సాంకేతికత ద్వారా గుర్తించే విధం గా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భం గా మేయర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఎస్ ఈ సత్యనారాయణ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఐసిసిసి ఇంచార్జి తేజస్వి తదితరులు పాల్గొన్నారు.



# భీమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నూతన శకం

### ఎల్లారెడ్డి ఎమ్మెల్యే చొరవతో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేజింగ్ డైరెక్టర్ హామీ!

**నీలగిరి వార్తల రెడ్డి ప్రతినిధి.**

ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్, హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి (ఐఏఎస్ ను కలిశారు. తాడ్వాయి మండలం సంతాయిపేట్ గ్రామంలోని భీమేశ్వర స్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతుల పనులను వెంటనే మంజూరు చేయాలని ఆయన గట్టిగా విజ్ఞప్తి చేశారు.

**ప్రధానంగా ఎమ్మెల్యే సూచించిన అభివృద్ధి పనులు:**

అభిగమన మార్గం మెరుగుదల తాడ్వాయి సంతాయిపేట్ ప్రధాన రహదారి నుండి ఆలయానికి వెళ్లే మార్గాన్ని మెరుగుపరచడం. దిశా సూచిక బోర్డుల (సైన్‌బోర్డ్స్) ఏర్పాటు: భక్తులు సులభంగా గుర్తించేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం.– ప్రత్యేక వాహనాల నిలుపుదల స్థలం (పార్కింగ్ స్థలం) ఏర్పాటు: పర్యాటక వాహనాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం. భక్తుల వసతులు: త్రాగునీరు, మరుగుదొడ్లు, వేచి ఉండే గదులు ఏర్పాటు.

**- పరిసరాల మెరుగుదల:**

– భూదృశ్యాలు మరియు నడక మార్గాల (పాత్‌వే) అభివృద్ధి. – వీక్షణ వేదికలు , భద్రతా పట్టాలు (సేఫ్టీ రైలింగులు), మరియు దీపాల (లైటింగ్) వ్యవస్థ ఏర్పాటు. ఆలయ చరిత్రను తెలిపే వారసత్వ సమాచార బోర్డులు (హెరిటేజ్ ఇన్ఫర్మేషన్ బోర్డులు). – పర్యావరణ పర్యాటక (ఎకోటూరిజం) అంశాలు: అడవి ప్రాంతానికి అనుకూలంగా, – ట్రెక్కింగ్ మార్గాలు (నడక మార్గాలు) మరియు ప్రకృతి మండలాలు (నేచర్ జోన్లు). – స్థానిక గిరిజన కళాకారులు, మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయం కోసం స్టాల్స్. – ప్రాచీన శిల్పాలు, నిర్మాణాల సంరక్షణకు నిధులు కేటాయింపు.

**తక్షణ చర్యకు ఎమ్మెల్యే విజ్ఞప్తి:**

– సూచించిన పనులను అత్యవసరంగా మంజూరు చేయాలి.– సాంకేతిక బృందాన్ని (టెక్నికల్ టీమ్‌ను) త్వరగా ఆలయ పరిశీలనకు పంపాలి. లి విస్తృత ప్రాజెక్ట్ నివేదిక (– ) త్వరగా సిద్ధం చేయాలి. వల్లూరు క్రాంతి (ఐఏఎస్)



స్పందన: – "అవసరమైన సాంకేతిక బృందాన్ని (టెక్నికల్ టీమ్‌ను) త్వరలోనే స్థల పరిశీలనకు పంపిస్తాం." – "భీమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి అవసరమైన నివేదికను రూపొందించి మంజూరు చర్యలు చేపడతాం" అని ఆమె హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ వంటి ప్రజా ప్రతినిధులు నియోజకవర్గ చరిత్ర, సంస్కృతిని కాపాడేందుకు చేస్తున్న కృషి నిజంగా అభినందనీయం. వారి దూరదృష్టితో ఎల్లారెడ్డి నియోజకవర్గం పర్యాటక రంగంలో కొత్త శిఖరాలను అధిరోహించగలదు.

**మీరు అందించిన పదాలకు అనువాదం:**

– వీణ: తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ – : ఐఏఎస్ – అప్రోచ్ రోడ్డు: అభిగమన మార్గం – సైన్‌బోర్డ్స్: దిశా సూచిక బోర్డులు– పార్కింగ్: వాహనాల నిలుపుదల స్థలం – వెయిటింగ్ షెడ్లు: వేచి ఉండే గదులు– ల్యాండ్‌స్కేపింగ్: భూదృశ్యాలు – పాత్‌వే: నడక మార్గం – వీయింగ్ ప్లాట్‌ఫార్ములు: వీక్షణ వేదికలు – భద్రతా రైలింగులు: భద్రతా పట్టాలు – లైటింగ్ వ్యవస్థ – హెరిటేజ్ ఇన్ఫర్మేషన్ బోర్డులు: వారసత్వ సమాచార బోర్డులు – ఎకో టూరిజం: పర్యాటకం – ట్రెక్కింగ్: నడక మార్గం – నేచర్ జోన్లు – స్టాల్స్:
– టెక్నికల్ టీమ్ – విస్తృత ప్రాజెక్ట్ నివేదిక. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఇవ్వడం జరిగింది.

# ఆశ్రమ భూములను కాపాడండి

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

శ్రీ సచ్చిదానంద ఆశ్రమం రామాలయ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొవలి హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిని కాపాడుట ఏవో సుధాకర్ కి వినతిపత్రంతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీకరీంనగర్ జిల్లా కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ సచ్చిదానంద ఆశ్రమం రామాలయానికి చెందిన సర్వేనెంబర్ 278/5 లోని ఆలయానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని ప్రైవేట్ విద్యాసంస్థలకు 99 సంవత్సరాలు కు లీజుకు ఇచ్చిన సంఘటన ఇటీవల బహిర్గతమైంది ఇలాగే దేవాలయ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఆలయానికి సంబంధించిన భూములను కబ్జాదారులు కబ్జా చేస్తున్నారు .ప్రభుత్వం అధికారులు ప్రభుత్వ కాపాడుటకు కందకం తీశారు. కానీ అట్టి దానిని కొందరు కందకాని పూడ్చివేశారు. కావున వెంటనే కొత్తపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సచ్చిదానంద ఆశ్రమం రామాలయ భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని సర్వే ద్వారా సర్వే చేపిచ్చే ఆ భూమి చుట్టూ హద్దులు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతున్నాం .ఈ భూమి పక్కన గల కుంట శిఖం భూమిని కూడా హద్దులు ఏర్పాటు చేయగలరని కోరుతున్నాం .హరులైన పేదలకు ఇంద్రమ్మ ఇండ్ల స్థలాలకు మంజూరు చేయాలని కోరుతున్నాం. అలాగే కందకం పూడ్చిన వారిపై చర్యలు తీసుకోగలరని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్, జిల్లా ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు, నాయకులు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



# బస్సును ఢీకొని యువకుడు మృతి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**




కామారెడ్డి డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు కామారెడ్డి నుండి పిట్లం వైపు ప్రయాణిస్తుండగా, మార్గమధ్యంలో హాజీపూర్ గ్రామంలో ఓ ప్రయాణికుడిని దింపేందుకు డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయగా బస్సు ఆగింది. ఈ సందర్భంగా వెనుక నుండి వస్తున్న ఫిర్యాదుదారుని తమ్ముడు చిన్న కాశీరాం (32 సంవత్సరాలు), మంబాజీపేట గ్రామం, లింగంపేట మండలం చెందినవ్యక్తి తన మోటార్‌సైకిల్‌తో బస్సును ఢీకొని అక్కడికక్కడే మరణించాడు.ఈ ఘటనపై మృతుని అన్న పెద్ద కాశీరాం ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.

# స్థానిక సంస్థల ఎన్నికలు డిసెంబర్లో జరుపుటకు జరిగిన కేబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

షెడ్యూల్ 9 లో చేర్చి,42 శాతం రిజర్వేషన్లతో లేదంటే బీసీల ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందిఆలస్యమైనా సరే 42 శాతం కోటా తోనే ఎన్నికలు జరపాలి.రిజర్వేషన్ల విషయంలో "ఇండియా కూటమి"పార్లమెంట్లో ప్రైవేటు బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి ఏపార్టీలు మద్దతు ఇస్తరు చూద్దాంకొండ దేవయ్య గౌరవ అధ్యక్షులు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్–ఉత్తర తెలంగాణబీసీకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపిస్తామని, పదే పదే పలు మార్లు చెప్పిన సీఎంతో సహా మంత్రులు,ఈ రోజు జరిగిన కేబినెట్లో డిసెంబర్లో స్థానిక ఎన్నికలు జరుపుటకు నిర్ణయం తీసుకోవడం విడ్డూరంగా ఉందని,కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లను సాధిస్తామన్న మీరే డిసెంబర్లో ఎలా ఎన్నికలు నిర్వహిస్తారని,పార్లమెంటులో ఆమోదం పొంది,రాజ్యాంగ బద్ధంగా, చట్ట బద్ధంగా షెడ్యూల్ 9 లో చేర్చి తమిళనాడు తరహాలో రిజర్వేషన్లను సాధించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపాలని రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ లు అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల విజయాన్ని ఆసర చేసుకొని,పాత రిజర్వేషన్లతో గాని పార్టీ పర ఎన్నికలు జరిగితే బొక్కబోర్ల పడతారని,పదే పదే ఇచ్చిన మాట తప్పిన వారవుతారని బీసీల ఆగ్రహానికి గురైతారని,ఎన్నికలు ఆలస్యమైనను,ఇచ్చిన హామీ మేరకు ఈ నెల 24 న హైకోర్టులో ఎన్నికల రిజర్వేషన్ల కేసు తుది విచారణ ఉన్నందున,కేసువాయిదాకు ప్రయత్నాలను కొనసాగించి, అఖిలపక్షంతో,బీసీ జేఏసీ సంఘాలతో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత తరహాలో డిల్లీలో మఖాం



పెట్టి,ప్రధానిని,రాష్ట్రపతిని కలిసి ఒత్తిడి పెంచాలని,42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపాలని,బీసీ కోటా దక్కేదాక పోరు ఆపేది లేదని,రిజర్వేషన్లకు తూట్లు పొడిస్తే ,బీసీల తిరుగుబాటు తప్పదని కొండ దేవయ్య, పొలాస నరేందర్ అన్నారు.బీసీ రిజర్వేషన్ల బిల్లుల విషయంలో ఇండియా కూటమి పార్లమెంట్లో ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టాలని,అట్టి బిల్లుల ఆమోదానికి ఏ పార్టీ మద్దతు ఇస్తుందో, ఏ పార్టీ మద్దతు ఇవ్వదో స్పష్టమ వుతుందనీ,ఇచ్చిన మాట నిలబెట్టుకొనుటకు ,బీసలకు న్యాయం చేకూర్చుటకు "ఇండియా కూటమి"పేరుతో బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని దేవయ్య, నరేందర్ లు విజ్ఞప్తి చేశారు.

# లారీ ఓనర్స్ అధ్యక్షుడిగా బొద్దున ఓం ప్రకాష్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో లారీ ఓనర్స్ వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. సింగరేణి కోల్ బెల్ట్ ఏరియా లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బొద్దున ఓం ప్రకాష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతు లారీ ఓనర్స్ వెల్ఫర్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని ఓనర్స్ సమస్యలు పరిష్కరించడంలో ముందుంటూ అందరికి అందుబాటులో ఉంటానని అన్నారు. గౌరవ అధ్యక్షుడిగా కాంగ్రెస్ నాయకులు బండి సదానందం, ఉపాధ్యక్షుడిగా జుల స్వామి, జనరల్ సెక్రటరీగా మంచి కట్ల హరిబాబు, జాయింట్ సెక్రటరీ బామండ్ల అశోక్, ఆర్గనైజ్ సెక్రటరీ అడిచెర్ల రాజేశం, ట్రెజరర్ వడ్డేపల్లి ఉమా మహేశ్వర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ మంత్రి డాక్టర్ మంత్రి వివేక్ వెంకటస్వామితో మాత్రమే ఈ ప్రాంతం అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. లారీ ఓనర్స్ సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు..



# పర్యాటక ముఖచిత్రాన్ని మార్చే యువ నాయకుడు: ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ సాహసం!

### "ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని పర్యాటక రంగానికి 'హబ్'గా మారుస్తున్న మన ప్యాసన సభ్యులు మదన్ మోహన్"

**(నీలగిరి వార్త - ఎల్లారెడ్డి ప్రతినిధి)**

ఎల్లారెడ్డి నియోజకవర్గ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన అధ్యాయాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆరంభించారు. నియోజకవర్గంలోని ప్రతి మండలాన్ని జాతీయ, అంతర్జాతీయ పర్యాటక వేదికపై నిలబెట్టాలనే ఆయన దార్శనికత అద్భుతమైన ఫలితాలను ఇవ్వడం మొదలుపెట్టింది. స్థానిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయాలనే ఈ యువ నాయకుడి తపన నిజంగా ప్రశంసనీయం.

**ప్రతి మండలం..**

**ఒక పర్యాటక ఆకర్షణ కేంద్రం!**

ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషి, నిబద్ధతతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గానికి కొత్త గుర్తింపును తీసుకు వస్తున్నాయి: 1. ఎల్లారెడ్డి మండలం – నవనగర శోభ: ఎల్లారెడ్డి పెద్ద చెరువును కేవలం జలవనరుగా కాకుండా, అత్యద్భుత పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ఆయన నడుంబిగించారు. అర్బన్ పార్క్ మరియు చెరువుపై వాకింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు, పెద్ద రాష్ట్రస్థాయి పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఆయన సంకల్పాన్ని చాటుతోంది. 2. నాగిరెడ్డి పేట్ మండలం – చారిత్రక వైభవం: చోళులు, పల్లవుల కాలం నాటి తాండూర్ రాజరాజేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేసి, దానికి రాష్ట్రస్థాయి గుర్తింపును తీసుకురావడంలో ఆయన విజయం సాధించారు. అంతేకాక, ప్రసిద్ధి చెందిన పోచారం ప్రాజెక్టును ఎకో టూరిజం ప్రాజెక్టుగా అంతర్జాతీయ స్థాయిలో నిర్మించడానికి ప్రతిపాదనలు పంపడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. 3. రామారెడ్డి మండలం – ఆధ్యాత్మిక వెలుగు: రామారెడ్డి కాలభైరవ స్వామి ఆలయాన్ని ఏకంగా దక్షిణ కాశీగా తీర్చిదిద్దడానికి ప్రతిపాదనలు పంపడం ద్వారా, ఈ ప్రాంతాన్ని పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చేందుకు ఆయన ప్రణాళికలు రచిస్తున్నారు. 4. లింగంపేట్ మండలం – కళాత్మక కేంద్రం: లింగంపేటలోని రాజన్న బావిని ఒక చారిత్రక కట్టడంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని, దానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపును తీసుకువచ్చారు. ప్రస్తుతం ఈ ప్రాంతం వెడ్డింగ్ షూట్లు, షార్ట్ ఫిలిం షూటింగ్‌లకు ప్రసిద్ధి చెంది, పర్యాటకంగా ఒక 'హాట్ స్పాట్'గా మారింది. 5. తాడ్వాయి మండలం – అంతర్జాతీయ ఆకర్షణ: తాడ్వాయిలోని సంతాయిపేట్ వద్ద ఉన్న భీమేశ్వర స్వామి ఆలయాన్ని అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి, పక్కా ప్రణాళికతో కూడిన ప్రతిపాదనలను సంబంధిత అధికారులకు పంపారు. 6. గాంధారి మండలం – భవిష్యత్తుపై దృష్టి: గాంధారి మండలాన్ని కూడా పర్యాటక రంగంలో ముందుకు తీసుకుపోవడానికి ఆయన చేస్తున్న నిరంతర ప్రయత్నాలు త్వరలోనే ఫలించనున్నాయి.సమగ్ర అభివృద్ధికి నిదర్శనం:







ఎమ్మెల్యే మదన్ మోహన్ కేవలం రహదారులు, భవనాల నిర్మాణానికే పరిమితం కాకుండా, నియోజకవర్గంలోని ప్రతి మారుమూల ప్రాంత చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి అందాలను వెలికితీసి, వాటికి జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఆయన చొరవ, నిబద్ధత ఎల్లారెడ్డి పర్యాటక ముఖచిత్రాన్ని సమూలంగా మారుస్తూ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా అడుగులు వేస్తోంది.నిస్సందేహంగా, ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో కొత్త శిఖరాలకు చేర్చే నిజమైన 'డైనమిక్ లీడర్' అనడంలో సందేహం లేదు!

# సత్తన్నకు కన్నీటి వీడ్కోలు పలికిన నల్లాల ఓదెలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి చెందిన సింగరేణి ఉద్యోగి తోట సత్తన్న అంతిమ యాత్రలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు పడే మోసి డప్పు కొట్టి కన్నీటి వీడ్కోలు పలికారు. ఆదివారం రాత్రి నాగపూర్ హైదరాబాద్ జాతీయ రహదారి పై జరిగిన రోడ్డు ప్రమాదంలో సతీష్ మృతి చెందరు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, యూనియన్ నాయకులు, సలేంద్ర సత్యనారాయణ, కంపెల్లి సమ్మయ్య, మేడిపల్లి సంపత్, వెంకటస్వామి, గండ్ల సంపత్, దేవి భూమయ్యా సహా కేకే5 గని కార్మికులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై కన్నీటి వీడ్కోలు పలికారు.



# బల్లిపాడు లో 18న ఉచిత మెగా వైద్య శిబిరం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామం లో స్థానిక డా.పృద్విరాజ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరము నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ శిభిరము నందు రాజమండ్రి ప్రముఖ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వి స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ మరియు శ్రీవాణి డెంటల్ హాస్పిటల్ వారిచే సేవలదిస్తున్నారు . ఈ శిభిరం నందు ఉచిత మందులు మరియు రక్త పరీక్షలు 50% రాయితితో చేస్తారన్నారు. కావున పరిసర గ్రామ ప్రజలు ఈ శిబిరంలో పాల్గొనవలసినదిగా తెలిపారు.

## వివాహ వేడుకకు హాజరైన కేటీఆర్ చల్మెడ మాజీ ఎంపీ వినోద్ కుమార్ కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మాజీ మంత్రి కేటీఆర్ సంజయ్ అగయ్య టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన నాయకులు గోపు బాలరాజు కుమారుడు వెంకటేష్ రాజ్ వివాహం సిరిసిల్ల పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు కుమార్తె మాధురితో జరగగా రిసెప్షన్ వేడుక సిరిసిల్ల రగుడు ప్రాంతంలో గల సాయి మణికంఠ గార్డెన్లో సోమవారం సాయంత్రం నిర్వహిం చారు. ఈ వేడుకకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ లిబిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చా ర్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, జిల్లా జడ్పీ మాజీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ-రాఘవ రెడ్డి, వేములవాడ- సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్మన్ లు జిందం కళ, రామతీర్థపు మాధవిరాజు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, వేములవాడ సిరిసిల్ల పట్టణ మాజీ కౌన్సిలర్లు సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు.



## బండి సంజయ్ యునిట్ మార్చ్ 19 న హుజురాబాద్ బూత్ సమ్మేళనం విజయవంతం చేద్దాం

**వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటుచేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాలతో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 15వ జయంతి కార్యక్రమాలలో భాగంగా పార్లమెంట్ పరిధిలోని ఎనిమిది కిలోమీటర్ల పాదయాత్రను లో భాగంగా బండి సంజయ్ సిరిసిల్లకు విచ్చేస్తున్న సందర్భంగా మంగళ వారం సిరిసిల్లకు పెద్ద ఎత్తున తరలి వెళ్దామని పిలుపునిచ్చారు అలాగే ఈనెల 19న రాష్ట్ర పార్టీ ఆదేశాలతో హుజురాబాద్ లో జరిగే బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి రాష్ట్ర అధ్యకులు పాల్గొంటున్న సందర్భంగా అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ముందు ఉన్న రెండు కార్యక్రమాలలో పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమానికి ఇన్చార్జిలుగా వెంకటేశ్వరరావు లింగంపల్లి శంకర్ మార్త సత్తయ్య మాట్లాడుతూ వేములవాడ నుంచి పెద్ద ఎత్తున బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి కమిటీ నాయకులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పెన్షనర్ల కోసం ప్రత్యేక క్యాంప్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల మందమర్రి పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ కేంద్రంగా సి.ఎం.పి.ఎఫ్ పెన్షనర్ల కోసం సింగరేణి యాజమాన్యం అధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతు జీవన్ ప్రమాన్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ప్రతి సంవత్సరం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏరియాలో రెండు రోజుల పాటు పెన్షనర్ల కోసం ఈ సేవలు అందుబాటులో ఉంటాయని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సి.ఎమ్.పి.ఎఫ్.ఓ అధికారుల సలహాలు సూచనలతో పునరుద్ధరణ పై అవగాహన కల్పించడం జీవన్ ప్రమాన్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఆన్ లైన్ లో ఎలా పునరుద్ధరణ చేయాలో చెప్పడం జరుగుతుందని తెలియజేశారు. పెన్షనర్లు పి.పి.ఓ కాపీ, ఆధార్ కార్డ్, బ్యాంక్ పాస్ పుస్తకం, పాన్ కార్డ్ అలాగే ఆధార్ తో లింక్ చేసిన ఉన్న మొబైల్ నెంబర్ తీసుకుని ఈ క్యాంప్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఏ.ఐ.టీ.యూ.సీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, సి.ఎం.పి.ఎఫ్ రీజనల్ కమిషనర్ గోవర్ధన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, అన్ని గనుల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక సమస్యలు పరిష్కరించాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు: భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పిలుపుమేరకు కార్మికులకు జీవన భద్రత ఉపాధి భద్రత కల్పించాలని 12 గంటల పని విధానాన్ని రద్దుచేసి ఎనిమిది గంటలకనే దాన్ని అమలు పరచాలని భవన నిర్మాణ కార్మికులకు బి.ఓ. సి బోర్డును పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతోటి కార్మిక హక్కులను కోసం స్థానిక కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత కి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించినటువంటి ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈమని గ్రీష్మ కుమార్, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. న్యాయమైన కార్మికుల డిమాండ్లను పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా కార్మికుల ఐక్యంగా ఉద్యమిస్తారని హెచ్చరించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హైకోర్టు న్యాయవాది నంబూరు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ప్రజల జీవించే హక్కులను కాపాడాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 12 పని గంటల పెంపు బానిస సమాజం విధానం అని ప్రజాసామిక భారతదేశంలో పౌరులు ఎన్ని గంటలు పనిచేస్తారని దాన్ని తిరిగి 12 గంటలుగా పెంచడం అంటే బానిస సమాజాన్ని తలపిస్తుందని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు లక్షణం లేబర్ కోట్లను రద్దు పరసి కార్మికుల జీవించే హక్కులను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు నాయకురాలు ఈమని మల్లిక మాట్లాడుతూ కార్మిక మహిళల పరిస్థితిని అత్యంత ధైర్యంగా ఉన్నదని అన్నారు. మహిళ కార్మికులు సమాన పనికి సమాన వేతనం పొందటం లేదని ఆవేదన చెందారు ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఐఎఫ్టియు నాయకులు పామర్తి సత్యనారాయణ, గెడ్డం రవీంద్ర వెలిగట్ల శ్రీనివాస్, గణపతి, ఎలక్ట్రికల్ శ్రీనివాస్, పోసియా, భగవాన్ తదితరులు పాల్గొన్నారు




# ఏపీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలి..!

**రాష్ట్ర కార్యదర్శి కేఎండి ఫరుక్, జిల్లా ఉపాధ్యక్షులు నర్సప్పలు డిమాండ్**

**పాత్రికేయుల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక**

**ఆదోని డివిజన్ అధ్యక్షులుగా జి రాజశేఖర్**

**ఎమ్మిగనూరు - నవంబర్ 17**

**నీలగిరి వార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని ఏపీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఎండి ఫరుక్ జిల్లా ఉపాధ్యక్షులు నరసప్ప డిమాండ్ చేశారు. ఈమెరకు ఎమ్మిగనూరు పట్టణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముఖ్య నేతల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె యం డి ఫరూక్, హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో 50% రాయితీతో కూడిన ఉచిత విద్యను అందించాలని మండల స్థాయి రిపోర్టర్లకు రెండున్నర సెంట్లు ,పట్టణం లో రిపోర్టర్లకు మూడున్నర సెంట్ల స్థలాన్ని కేటాయించాలని పేర్కొన్నారు రిపోర్టర్ హక్కుల కోసమే అలుపెరగకుండా పోరాటం చేస్తామని మండల స్థాయి రిపోర్టర్లకు హామీ ఇచ్చారు ఏపీజేఎఫ్ ఆదోని డివిజన్ కమిటీల బలోపేతం కొరకు ఆదోని కన్వీనర్ గా రాజశేఖర్ ను, ఉపాధ్యక్షులుగా ప్రసన్నకుమార్ ను, ఎన్నుకోవడం జరిగింది వారితోపాటు మంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులుగా చంద్రమోహన్ రెడ్డి, గోనెగండ్ల మండల అధ్యక్షులుగా హనుమన్న, ఉపాధ్యక్షులుగా మునె ప్ప, ఎమ్మిగనూరు మండల అధ్యక్షులుగా భీమన్న, ఎమ్మి గనూరు మండల ఉపాధ్యక్షులుగా అజిత్, పెద్దకడూరు మండల ఉపాధ్యక్షులు భీమిరెడ్డి,నూతనంగా ఎన్నుకున్నారు ఎన్నికైన అధ్యక్షులు కార్యదర్శులు రాష్ట్ర కార్యదర్శి కే యం డి ఫారుక్, జిల్లా ఉపాధ్యక్షులు నరసప్ప కి అలాగే ఎమ్మిగనూరు కార్యదర్శి దాసు గారులకు శాలువుతో సత్కరించి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు ప్రతి ఒక్క జర్నలిస్టులు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండ వారి హక్కుల కోసమే పాటుపడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలాల స్థాయి జర్నలిస్టులు నూర్ బాషా చెన్నయ్య దళిత ప్రజా సంఘాల నాయకులు సుమాల చార్లెస్, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం కొవ్వూరు రూరల్ పోలీసు స్టేషన్ ను కొవ్వూరు డిఎస్పి దేవకుమార్ తనిఖీ చేశారు. ఎస్సై శ్రీహరి డీఎస్పీకి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు డీఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించి రికార్డులను తనిఖీ చేసారు. పెండింగ్ కేసు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవ్వూరు డివిజన్ పరిధిలో ఫ్రెండ్లీ పోలీస్ నడుస్తుదన్నారు. బాధితులు ఎవరైనా నిర్భయంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయొచ్చన్నారు. అదే విధంగా ఫిర్యాదుల స్వీకరణలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రూరల్ సీఐ విజయబాబు, ఎస్ఐ శ్రీహరి సిబ్బంది పాల్గొన్నారు.



## పాస్టర్ విలియమ్స్ కి రక్షణ కల్పించాలి క్రైస్తవ సంఘాలు గ్రామ ప్రజలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు తాళ్లపూడి మండలం పోచవరం రాగోలపల్లి, తుపాకుల గూడెం గ్రామ ప్రజలు పాస్టర్ విలియమ్స్ క్రైస్తవ సంఘ నాయకులు సోమవారం రాజమండ్రి కలెక్టరేట్లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి వినతి పత్రం అందజేశారు. క్రైస్తవ సంఘ నాయకులు గ్రామస్తులు మా ప్రాంత పాస్టర్ జి విలియమ్స్ వారి కుమారుడు మనష్షేబాబు కులాలకు మతాలకు అతీతంగా రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 లో భాగంగ అనేకమందికి మా గ్రామ ప్రజలకు ఎఫ్రాయిముగ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు చేస్తున్నారని కొవ్వూరు గవర్నమెంట్ హాస్పిటల్ 16 ఆక్సిజన్ సిలిండర్ తాళ్లపూడి అన్నదేవరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు ఏసీలను అందజేశారని కొవ్వూరు పట్టణంలో క్రిస్టియన్ పేటలో ఇల్లు కాలిపోయి నిర్వసులైన వారికి ఆర్థిక సాయం అందించారని మా గ్రామంలో కొంతమంది వ్యక్తులు గత కొంతకాలంగా ఒక సామాన్యమైన పాస్టర్ ను టార్గెట్ చేస్తూ రాజకీయాలు ప్రయోజనాలు కోసం చాలా ఇబ్బంది పెడుతున్నారని కొండ భూమిని భూస్వాములు ఆక్రమించుకుని పాస్టర్ చేస్తున్న వంటి మంచి కార్యక్రమాలను వక్రీకరిస్తూ ప్రజలను అన్య మత ప్రచారం చేస్తున్నారని భూములను లాక్కున్నారని కొంతమంది రాజకీయ నాయకులు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని సంఘసంస్కర్త, అన్నదానం వస్త్ర దానం విద్యాదానం చేస్తున్న పాస్టర్ విలియమ్స్ కి రక్షణ కల్పించాలని గ్రామస్తులు క్రైస్తవ సంఘ నాయకులు కలెక్టర్ కీర్తి చేకూరి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు క్రైస్తవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పోలీసుల సహకారంతో లచ్చన్నకు శస్త్ర చికిత్స

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మాజీ మావోయిస్ట్ ఆత్రం లచ్చన్న కంటికి శస్త్రచికిత్స చేయించిన సీఐ బన్సీలాల్. మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారేపల్లి గ్రామానికి చెందిన మాజీ మావోయిస్ట్ దంపతులు ఆత్రం లచ్చన్న, అంకుబాయి దంపతులు నాలుగు నెలల క్రితం లొంగిపోయారు. కంటి చూపు సమస్యతో తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎస్సై రాజేందర్ చెన్నూరు రూరల్ సిఐ బన్సీలాల్ దృష్టికి తీసుకువెళ్ళారు. పోలీసులు మానవత్వంతో మంచిర్యాల కేంద్రంలోని పవన్ కంటి పరీక్షల కేంద్రంలో లచ్చన్న కంటికి శస్త్ర చికిత్సకు సహకారం అందించి మానవత్వం చూపించారు.




## తోట త్రిమూర్తులు ని కలిసిన తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండపేట వైఎస్ఆర్సిపి పార్టీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ, పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు,మండపేట నియోజవర్గం ఇంచార్జ్ శ్రీ తోట త్రిమూర్తులు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన తూర్పు గోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ,తాళ్లపూడి మండలం కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం,తూర్పు గోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు.



# వైభవంగా అయ్యప్ప కళశరి పూజా మహోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండల కేంద్రమైన తాళ్లపూడి లో అయ్యప్ప భక్తుల కొరకు బెకరీ చిన్నా స్వామి ఏర్పాటు చేసిన శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప పీఠం లో భక్తులు అద్వర్యం లో కలశ పూజా మహోత్సవం ఘనంగా జరిగింది. అయ్యప్ప దీక్షా పరులకు కలశ పూజ చేయటం ఓ ప్రధాన ఘట్టం గా భావిస్తుంటారు. ఈ నేపథ్యం లోనే అర్చకులు చెబోలు సుబ్రహ్మణ్యం అద్వెర్యం లో పూజా కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ముందుగా సమీపం లోని అయ్యప్ప స్వామి కి కలశాలతో వెళ్లి అభిషేకం చేసిన అనంతరం పీఠం లో పాటలు, నృత్యాలతో కలశ పూజ చేపట్టారు. అయ్యప్ప శరణు ఘోషతో పీఠం దద్దరిల్లింది. సుమారు 200 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలను అరికట్టేందుకు కఠిన చర్యలు

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులపై అప్రమత్తండిజిటల్ అరెస్టులను నివారించేందుకు చైతన్యం

## ప్రజల్లోకి విస్తృతంగా సైబర్ సురక్ష స్లోగన్ విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు

**విజయవాడ,నీలగిరి వార్త ప్రతినిధి**

సైబర్ నేరాలను అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. నేరగాళ్లు కొత్త ఎత్తులు వేస్తున్నారని విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. డిజిటల్ అరెస్ట్ నేరాలను నివారించేందుకు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. సైబర్ సురక్ష అనే స్లోగన్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి.. సైబర్ నేరగాళ్ల ఆట కట్టిస్తామని ఆయన సోమవారం విజయవాడలో ప్రకటించారు. పోలీసుల పరంగా తీసుకునే చర్యల వల్ల నేరగాళ్లు తప్పించుకో కూడదని పేర్కొన్నారు. జీరో టోలరెన్స్ టూ క్రైం, సైబర్ క్రైం అని సీఎం చంద్రబాబు చెబుతుంటారని.. ఎటువంటి పరిస్థితుల్లో డిజిటల్ అరెస్టులు జరగకూడదని పేర్కొన్నారు. నెల రోజుల పాటుసైబర్ సురక్షా అనే కార్యక్రమం తీసుకుని.. దానిని ప్రారంభిస్తున్నామని తెలిపారు. 226 బ్యాంకులలో అవగాహన తీసుకు వచ్చేందుకు 226 టీంలు, బ్యాంకు ఉద్యోగులతో కలిసి.. ఖాతాదారుల్లో మార్పు తీసుకు వస్తామన్నారు. ఉన్నతస్థాయిలో దీనిపై సమావేశం ఏర్పాటు చేసి ప్రణాళికలు కూడా సిద్ధం చేశామని తెలిపారు. ఒక చిన్న అప్లికేషన్ కూడా రూపొందించామని.. దీనిని చదివితే ప్రతి ఒక్కరికీ అర్థమవుతుందని చెప్పారు. బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు, ప్రజల్లో అవగాహన తీసుకొచ్చే విధంగా సైబర్ సురక్షా పేరుతో నెల రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. సైబర్ నేరాలు వివిధ రూపాలలో జరుగుతున్నాయన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వారి కదలికలపై దృష్టి పెట్టి దొంగలను పట్టుకుంటున్నామని పేర్కొన్నారు. చైన్ స్నాచర్స్, బైక్ దొంగలు, గంజాయికి బానిసలుగా మారి చోరీ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ తరహా చోరీలను అరికడుతున్నామని తెలిపారు. తాము తీసుకున్న చర్యల వల్ల నలభై శాతం నేరాలు తగ్గాయని వివరించారు. ఎప్పుడూ లేని విధంగా 80 శాతం రికవరీతో విజయవాడ పోలీసులు ముందున్నట్లు తెలిపారు.

# నేడు టిటిడి ఆర్జిత సేవా టిక్కెట్లు విడుదల

## ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటేనే లభ్యం

**తిరుమల,నీలగిరి వార్త ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆర్జిత సేవ టికెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం మంగళవారం విడుదల చేయనుంది. ఈ నెల 18న ఉదయం 10 గంటలకు ఆర్జిత సేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల ఫిబ్రవరి కోటా టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనుంది. ఆసక్తి కలిగిన భక్తులు వీటిని బుక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఆర్జిత సేవా టికెట్లను ఎలక్ట్రానిక్ లక్కీడిప్ ద్వారా జారీ చేస్తారు. లక్కీడిప్ రిజిస్ట్రేన్‌కు ఈనెల 20 ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు. టికెట్లు పొందిన భక్తులు నవంబర్ 20 నుంచి 22 మధ్యాహ్నం 12 గంటలలోపు నగదు చెల్లించాల్సి ఉంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవ, శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవం టికెట్లను ఈ నెల 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటా విడుదల మధ్యాహ్నం 3 గంటలకు ఉంటుంది.అదేవిధంగా అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు, శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శనం టికెట్ల కోటాను 11 గంటలకు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్లను నవంబర్ 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

# ఎమ్మెల్యే భార్యకు డిజిటల్ అరెస్ట్ వేధింపులు

## ఏడుగురిని అరెస్ట్ చేసిన కడప పోలీసులు

**కడప,నీలగిరి వార్త ప్రతినిధి**

డిజిటల్ అరెస్టు పేరుతో పలువురిని సైబర్ క్రిమినల్స్ ఇటీవల మోసం చేస్తున్నారు. సైబర్ నేరస్తుల బారిన పడి బాధితులు పెద్దమొత్తంలో నష్టపోతున్నారు. తాజాగా తెలుగుదేశం పార్టీ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ భార్యను సైతం డిజిటల్ అరెస్ట్ చేశారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు పుట్టా సుధాకర్ యాదవ్ . ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు ఏడుగురిని అరెస్ట్ చేశారు కడప జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి: ఎమ్మెల్యే

**నీలగిరి వార్త వైరాబీ/**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని మన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చెందిన పార్టీ కాంగ్రెస్ పార్టీ , కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇల్లు, ఉచిత సన్న బియ్యం, రైతుబంధు, ఆడపడుచులకు ఉచిత బస్సు, అనేక ఉచిత ప్రభుత్వ పథకాలు బలంగా ప్రజల్లోకి తీసుకొచ్చారు అని పార్టీ శ్రేణులకు సూచించారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని మన వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పదిమంది ఎమ్మెల్యేల అనర్హతపై విచారణ

## స్పీకర్ తీరును తప్పపట్టిన సుప్రీం

## నాలుగు వారాల్లో నిర్ణయం ప్రకటించాలని ఆదేశం

**న్యూఢిల్లీ,నీలగిరి వార్త ప్రతినిధి**

స్పీకర్ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై మీరు నిర్ణయం తీసుకుంటారా? మేము తీసుకోవాలా ? అని సుప్రీంకోర్టు తెలంగాణ స్పీకర్‌ను ప్రశ్నించింది. ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారంలో కోర్టుధిక్కర పిటిషన్‌పై తెలంగాణ స్పీకర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోక పోవడంపై కేటీఆర్ కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ జరిగింది. కోర్టుధిక్కారంపై నాలుగు వారాల్లోగా జవాబు చెప్పాలని స్పీకర్‌కి దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్. గవాయి ధర్మాసనం విచారణ జరిపింది. మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోకపోవడం కోర్టు ధిక్కారమే.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ బీఆర్ గవాయి స్పష్టం చేశారు. నాలుగు వారాల్లోగా విచారణ పూర్తి చేస్తామని స్పీకర్ తరఫున న్యాయవాదులు అభిషేక్ సింగ్, ముకుల్ రోహత్గి వెల్లడించారు. తెలంగాణలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ అంశంపై సర్వోన్నత న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఈలోపు నిర్ణయం తీసుకోవాలని సూచించింది. కేసు విచారణను కూడా 4 వారాలకు వాయిదా వేసింది. తెలంగాణలో పదిమంది ఎమ్మెల్యేల అనర్హత అంశానికి సంబంధించి దాఖలైన మూడు వేర్వేరు పిటిషన్లు సోమవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చాయి. ఆ ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి దాఖలు చేసిన పిటిషన్లపై మూడునెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని జులై 31న జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. అయితే విభిన్న కారణాలవల్ల ఆలోపు నిర్ణయం తీసుకోవడం సాధ్యం కానందున స్పీకర్‌కు మరో రెండునెలలు గడువు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ శాసనసభ కార్యదర్శి దాఖలు చేసిన మిసిలేనియస్ అప్లికేషన్ సీజేఐ ధర్మాసనం ముందు 14వ నంబరులో లిస్ట్ అయింది. ఈక్రమంలో ఆయా పిటిషన్లపై సోమవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం స్పీకర్‌కు మరో 4 వారాల గడువు ఇచ్చింది.

# ఎయిడెడ్ టీచర్లకు మెడికల్ రియంబర్స్‌మెంట్

## ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్

**అమరావతి,నీలగిరి వార్త ప్రతినిధి**

ఎయిడెడ్ టీచర్లకు మెడికల్ రియంబర్స్‌మెంట్ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి చిట్టిబాబు, ఎల్కే చిన్నప్ప ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి ఒక పత్రిక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రస్తుతం 765 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే 2500 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి 1998 నుంచి ప్రభుత్వ మునిసిపల్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మాదిరి మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం లేదని తెలిపారు. అప్పటి నుంచి ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతోనే వైద్యం చేయించుకున్నారు. కరోనా సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు 169 మంది మరణించారని తెలిపారు. వారి ఆరోగ్యం కొరకు కుటుంబ సభ్యులు ఐదు లక్షల నుంచి 25 లక్షల వరకు ఖర్చు చేశారు. కానీ ఫలితం దక్కలేదు వారి కుటుంబ సభ్యులకు ఇంతవరకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. కనుక కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రస్తుతం ఉన్న ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

# సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉచిత ఉపకరణాలు

## ప్రత్యేక అవసరాల పిల్లలకు పంపిణీ

## సమగ్ర శిక్ష ఏపీసీ ఎం.రజనీకుమారి

**విజయవాడ,నీలగిరి వార్త ప్రతినిధి**

ఎన్‌టీఆర్ జిల్లాలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు అయిదు ప్రాంతాల్లో ఉచిత ఉపకరణాల నిర్ధారణ శిబిరాలు నిర్వహించనున్నట్లు సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.రజనీకుమారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్లలోపు ఉండి, సదరం సర్టిఫికెట్ ఉన్న, పాఠశాలలో నమోదైన విద్యార్థులు అర్హులని తెలిపారు. పూర్తి వివరాల కోసం తమ మండల భవిత కేంద్రాల్లోని ఐఈఆర్‌పీలను సంప్రదించవచ్చన్నారు. విజయవాడ అర్బన్‌కు సంబంధించి ఈ నెల 18న ఎంకే బేగ్ హైస్కూల్లో శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 19న మైలవరం లక్కిరెడ్డి హనిమిరెడ్డి హైస్కూల్లో, ఈ నెల 20న తిరువూరు నియోజకవర్గంలోని కంభంపాడు జెడ్‌పీహెచ్‌ఎస్‌లో శిబిరాలు ఉంటాయన్నారు.

# రైతుల అభివృద్ధి కూటమి ప్రభుత్వం లక్ష్యం ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

: కొవ్వూరు గత వైఎస్ఆర్సీపీ పాలనలో మార్కెట్ కమిటీలకు వచ్చే ఆదాయాన్ని ఇతర ఖాతాలకు మళ్ళించి మార్కెట్ కమిటీలను నిర్వీర్యం చేశారని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వేంకటేశ్వర రావు అన్నారు. కొవ్వూరు మార్కెట్ కమిటీ తొలి సర్వసభ్య సమావేశం సోమవారం కమిటీ చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014-19 కాలంలో టీడీపీ అధికారంలో ఉండగా మార్కెట్ కమిటీ ల బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారని అన్నారు. సింగిల్ విండో విధానంలో మార్కెట్ కమిటీలు, సొసైటీ లా ద్వారా రైతులకు ఎరువులు, విత్తనాలు సరఫరా చేయడం, రైతులే నేరుగా తమ పంటను అమ్ముకునేలా రైతు బజార్లు ఏర్పాటు చేయడం, పంటపొలాలకు వెళ్ళే పుంత రోడ్లు అభివృద్ధి చేయడం వంటివి చేశామన్నారు. ప్రస్తుతం మార్కెట్ కమిటీలు బలోపేతానికి అందరం కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. కుటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ మాట్లాడుతూ కొవ్వూరు మండలం కాపవరం వద్ద ఉన్న మార్కెట్ యార్డ్ అభివృద్ధి, మార్కెట్ కమిటీ కార్యాలయం, ప్రహారీ నిర్మాణానికి అవసరమైన 3.42 కోట్ల రూపాయల అంచనాలను ప్రభుత్వానికి అందించామన్నారు. ప్రభుత్వం సవరించిన అంచనాల ప్రకారం 2.42 కోట్ల రూపాయలు శాఖా పరమైన అనుమతుల కోసం పంపడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్నకుమారి ఏఎంసీ వైస్ చైర్మన్ రేఖపల్లి మంగమణి కమిటీ సభ్యులు అగ్రికల్చర్ ఏడి శ్రీనివాస్ మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



# మూడు దశాబ్దాల మాదిగల మహోద్యమ విజయోత్సవ సభ జయప్రద చేయాలని

**వెల్దుర్తి నవంబర్ 17 నీలగిరి వార్త**

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ పిలుపునిచ్చారు, వెల్దుర్తి లో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి విజయోత్సవ సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు, అనంతరం దాదిపోగు నవీన్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పై గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుకూలంగా ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ,2025 వ సంవత్సరం లో ఏబిసిడి గ్రూపులు గా ఎస్సీ వర్గీకరణ చట్టం చేసి ,మాదిగ ఉపకులాలకు సామాజిక న్యాయం జరిగినందుకు, 32 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ లో మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా పరిష్కారం దొరికినందుకు ,ఇది వర్గీకరణ కోరుకునే మాదిగల విజయంగా భావిస్తూ ఎన్నో పోరాటాలు ,మరెన్నో త్యాగాలు ,వాటి అన్నిటిని అధిగమించి కొనసాగిన మాదిగ ఉద్యమానికి అండగా నిలిచిన రాజకీయ పార్టీలకు ,సామాజిక ఉద్యమకారులకు ,ప్రజాస్వామ్యం వాదులకు, ప్రస్తుత మరియు పూర్వ మాదిగ ప్రజా ప్రతినిధులకు పేరుపేరునా సామాజిక ఉద్యమ కారులకు అభినందనలు తెలియ చేస్తున్నామని,మూడు దశాబ్దాల మాదిగల విజయోత్సవ సభ విజ.



# నిర్ణీత గడువు లో అర్జీలు పరిష్కారం తప్పనిసరి కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత

**కొవ్వూరు: నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత మీకోసం పీజీఆర్ఎస్ వేదికలో ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి అర్జీని బాధ్యతతో పరిశీలించి నిర్ణీత గడువులోపు పరిష్కారం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన “పీజీఆర్ఎస్ మీ కోసం” కార్యక్రమంలో వచ్చిన అర్జీలను స్వీకరించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈరోజు మొత్తం 11 అర్జీలు పీజీఆర్ఎస్ ద్వారా అందాయని తెలిపారు.ప్రజలకు చేరువైన సుపరిపాలన కోసం ప్రభుత్వమిచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా, ప్రతి శాఖాధికారి తమ శాఖకు సంబంధించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ సూచించారు. క్షేత్ర స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి తిరిగి అర్జీలు రావడానికి అవకాశం లేకుండా చూడటం అధికారులు లక్ష్యంగా పెట్టుకోవాలని ఆమె పేర్కొన్నారు.

**మీకోసంలో వచ్చిన కొన్ని ముఖ్య అర్జీలు:**

కండే సుబ్బారావు, కాలిదారి గ్రామం, ఉండ్రాజవరం మండలం ౦ భూమి సర్వే చేసి హద్దులు చూపించాలని విజ్ఞప్తి.డోలా సత్తిబాబు, ఇద్దరమ్మా కాలనీ, కొవ్వూరు ౦ కాలనీలో రోడ్లు, డ్రెయిన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ అర్జీ.ఈ కార్యక్రమంలో కెఆర్సీ తహసీల్దార్ పి.అచ్యుత కుమారి, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

